

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 29, జులై 2026 16 పేజీలు



వర్షాకాల వ్యాధులపై
అప్రమత్తం..!

2 లో

ఆస్పత్రుల్లో మందుల కొరత ఉండొద్దు

సెప్టెంబరులోగా మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి

రూ.235 కోట్లతో నిర్మిస్తున్న 450 పడకల ఆస్పత్రిని త్వరితగతిన పూర్తి చేయాలని

మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థపై మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని జిల్లా వైద్య రంగానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కోర్సుల విస్తరణతో పాటు వైద్య మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు.



గ్రామాల్లో చెత్తకు చెక్..!

పరిశుద్ధంపై రాజీ లేదు

సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాలు

చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి..

వీబీజీఆర్ఏఎం నిధులతో శాశ్వత ఆస్తులకే ప్రాధాన్యం

2 లో

కోరుట్ల, ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని ఘన వ్యర్థాల నిర్వహణను సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను, సర్పంచ్‌లను ఆదేశించారు. గ్రామాల్లో చెత్త నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేస్తూ, ప్రతి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంగళవారం కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్‌ల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.



ఖరీదైన రాజకీయం..
ఖాకీల్లో వర్గ పోరు...

అనుకున్నదొక్కటి.... అయ్యిందొక్కటి...

కాస్టీగా మారిన పోలీస్ ఎన్నికలు..!

కొలువు తీరక ముందే రద్దు చేసిన పోలీస్ బాస్....?

2 లో

అయితే కులం,మతం,ప్రాంతం బేధం లేకుండా విధులు నిర్వహించే విభాగం ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. యూనిఫామ్ ధరించినప్పుడే కులం,మతం,ప్రాంతం బేధం లేకుండా బంధు ప్రీతి లేకుండా చట్టాన్ని కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రమాణం చేసి ఉద్యోగాల్లో చేరే పోలీసులు కూడా వర్గ ప్రీతి ప్రారంభించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విభాగంలో కీలకంగా మారిన పోలీస్ శాఖలో వారి పెత్తనం ఉండాలనీ,జిల్లాలో తమ వర్గానిదే పెత్తనం అన్నట్లుగా సాకు చూపుతూ పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల్లో తమదైన శైలిలో పీఠం కైవసం చేసుకున్నట్లు సమాచారం. అయితే పోలీస్ బాస్ దాకా విషయం చేరడంతో ఎన్నికలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఇక చేసేదేమీ లేక సైలెంట్ అయిపోయిన కరీంనగర్ కాప్ ల తీరుపై కథనం..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికగా మొదలైన రాజకీయాలు నేడు గడపగడపకు చేరుకున్నాయనే విమర్శలు లేకపోలేదు. ఇక ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చి వాటిని పెంచి పోషిం చడంతో కుల రాజకీయాలు ప్రభుత్వ విభాగాల్లోనూ మొదలయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో చెత్తకు చెక్..!

పారిశుద్ధంపై రాజీ లేదు

సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాలు

చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి..

వీబీజీఆర్ఏఎం నిధులతో శాశ్వత ఆస్తులకే ప్రాధాన్యం

కోరుట్ల, ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని ఘన వ్యర్థాల నిర్వహణను సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను, సర్పంచ్‌లను ఆదేశించారు. గ్రామాల్లో చెత్త నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేస్తూ, ప్రతి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మంగళవారం కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్‌ల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, గ్రామీణ పారిశుద్ధం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీబీజీఆర్ఏఎం నిధుల వినియోగంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక దిశానిర్దేశాలు చేశారు.

సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఘన వ్యర్థాల నిర్వహణ

గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను సుప్రీంకోర్టు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు. తాజా మార్గదర్శకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుండగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతి వారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీలు పారిశుద్ధ్య కార్యక్రమాలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, వాటిని కేవలం పేరుకే పరిమితం చేయవద్దని స్పష్టం చేశారు.

నాలుగు రకాలుగా చెత్త వర్గీకరణ తప్పనిసరి

ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, వైద్య వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా తప్పనిసరిగా వేరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ ఈ విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే నెల రోజుల పాటు గ్రామసభలు నిర్వహించి



ప్రజలకు చెత్త వర్గీకరణ ప్రాధాన్యాన్ని వివరించాలని సూచించారు. వర్గీకరించని చెత్తను భవిష్యత్తులో సేకరించబోమనే విషయాన్ని ప్రతి కుటుంబానికి తెలియజేయాలని పేర్కొన్నారు. నాలుగు రకాల వ్యర్థాల సేకరణకు అవసరమైన డంపింగ్ ప్రదేశాలను జిల్లా యంత్రాంగం గుర్తిస్తోందని, అవసరమైన సామగ్రిని గ్రామపంచాయతీలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు.

మహిళా సంఘాలు ముందుకు రావాలి

ఘన వ్యర్థాల నిర్వహణలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

ఇటీవల సిద్ధిపేట, ఖమ్మం జిల్లాల్లో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ప్రారంభమయ్యాయని, భవిష్యత్తులో జగిత్యాల జిల్లాలోనూ ప్రత్యేక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని సూచించారు.

శాశ్వత ఆస్తులకే వీబీజీఆర్ఏఎం నిధులు

వీబీజీఆర్ఏఎం నిధులను కేవలం రోడ్లు, డ్రైనేజీలకే పరిమితం చేయకుండా గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే శాశ్వత ఆస్తుల నిర్మాణానికి వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల ప్రహరీ గోడలు, గ్రామ పంచాయతీ భవనాలు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర మోలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.సర్పంచ్‌ల పదవీకాలం చివరి సంవత్సరంలో పనులు ప్రారంభిస్తే పూర్తిచేయడం కష్టమవుతుందని, ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి కృషి చేయాలని సూచించారు.

సెప్టెంబరులోగా మెడికల్ కాలేజీ సిద్ధం

జగిత్యాలలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనాల పనులను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని వసతులను కల్పించాలని సూచించారు.

450 పడకల ఆస్పత్రి పనులు వేగవంతం చేయాలి

రూ.235 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 450 పడకల ఆధునిక ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు. రేడియాలజీ విభాగం ప్రస్తుతం ఆస్పత్రికి దూరంగా ఉండటంతో దానిని ప్రధాన ఆస్పత్రి ఆవరణలోకి తరలించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు.

కొత్త అంబులెన్స్.. విద్యార్థులకు బస్సు

జిల్లా ఆస్పత్రికి కొత్త అంబులెన్స్, మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. పాత బస్టాండ్ ప్రభుత్వ ఆస్పత్రిలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.2 కోట్ల నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

ట్రామా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్

జగిత్యాల పాత బస్టాండ్ ప్రాంతంలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానలు, నూకపల్లి అర్బన్ కాలనీలో బస్తీ దవాఖాన ఏర్పాటు ప్రతిపాదనలపైనా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.సమావేశంలో రాష్ట్ర వైద్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా, డీఎంఈ శివరాం ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, డీసీహెచ్ఎస్ రామకృష్ణ, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షాకాల వ్యాధులపై అప్రమత్తం..!

ఆస్పత్రుల్లో మందుల కొరత ఉండొద్దు

సెప్టెంబరులోగా మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి

రూ.235 కోట్లతో నిర్మిస్తున్న 450 పడకల ఆస్పత్రిని త్వరితగతిన పూర్తి చేయాలని

మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థపై మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని జిల్లా వైద్య రంగానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కోర్సుల విస్తరణతో పాటు వైద్య మోలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు.

మందుల నిల్వలపై ప్రత్యేక దృష్టి

వర్షాకాలంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఇతర అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులను ముందస్తుగా నిల్వ ఉంచాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా మందుల కొరత తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు చికిత్సలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.





ఖరీదైన రాజకీయం..

ఖాకీల్లో వర్గ పోరు...

అనుకున్నదొక్కటి.... అయ్యిందొక్కటి...

కాస్టీగా మారిన పోలీస్ ఎన్నికలు..!

కొలువు తీరక ముందే రద్దు చేసిన పోలీస్ బాస్....?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికగా మొదలైన రాజకీయాలు నేడు గడపగడపకు చేరుకున్నాయనే విమర్శలు లేకపోలేదు. ఇక ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చి వాటిని పెంచి పోషించడంతో కుల రాజకీయాలు ప్రభుత్వ విభాగాల్లోనూ మొదలయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే కులం,మతం,ప్రాంతం బేధం లేకుండా విధులు నిర్వహించే విభాగం ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. యూనిఫామ్ ధరించినప్పుడే కులం,మతం,ప్రాంతం బేధం లేకుండా బంధు ప్రీతి లేకుండా చట్టాన్ని కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రమాణం చేసి ఉద్యోగాల్లో చేరే పోలీసులు కూడా వర్గ ప్రీతి ప్రారంభించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విభాగంలో కీలకంగా మారిన పోలీస్ శాఖలో వారి పెత్తనం ఉండాలనీ,జిల్లాలో తమ వర్గానిదే పెత్తనం అన్నట్లుగా సాకు చూపుతూ పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల్లో తమదైన శైలిలో పీఠం కైవసం చేసుకున్నట్లు సమాచారం.... అయితే పోలీస్ బాస్ దాకా విషయం చేరడంతో ఎన్నికలను రద్దు చేసినట్లు తెలుస్తోంది... ఇక చేసేదేమీ లేక సైలెంట్ అయిపోయిన కరీంనగర్ కాప్‌ల తీరుపై కథనం..

గతంలో వైభవంగా ఎన్నికలు:

ప్రతి జిల్లా పోలీస్ విభాగంలో పోలీస్ అధికారుల సంఘం ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో పోలీసు అధికారుల సంఘం కీలకంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యేక రాష్ట్రంలోనూ సిబ్బంది కష్టనష్టాలపై ఉన్నతాధికారులకు ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తూ చురుకుగా వ్యవహరించేది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం కొనసాగుతూ వచ్చిన పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పడడంతో తిరిగి నామినేట్ పద్ధతిలో ఆయా జిల్లాలకు సంఘాలు ఏర్పడ్డాయి. స్వరాష్ట్రం ఏర్పడి కూడా దశాబ్దం పైమాటే కావడంతో తిరిగి ఎన్నికలు జరిపి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని భావించారు. ఈ క్రమంలోనే కరీంనగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రక్రియ మొదలైంది.

ఎన్నికలు జరిగిన తీరిది....!.

జిల్లాలో పోలీస్ అధికారుల సంఘం ఎన్నిక జరపాలని నిర్ణయించిన వెంటనే కొత్తగా పోలీస్ శాఖలో చేరిన సిబ్బందితోపాటు అధికారులకు కూడా ఎన్నికలపై దృష్టి పడింది. అయితే ఉమ్మడి జిల్లాలో తమ వర్గానిదే పెత్తనం అన్నట్లుగా భావించిన కొందరు పోలీసు అధికారులు సంఘం అధ్యక్ష పదవి చేజిక్కించుకునేందుకు తాయిలాలు పంపిణీ మొదలుపెట్టారనే ఆరోపణలు లేకపోలేదు. ముందుగా సభ్యులను నామినేట్ చేసి ఎలాంటి అడ్డు లేకుండా చేసుకున్న ఆ వర్గం అధ్యక్ష పదవి దక్కేందుకు ఎవరు పోటీ రాకుండా ఉండేందుకు ఖరీదైన ఫోన్లు బహుమతిగా ఇచ్చేందుకు అంగీకారం చేసుకున్నారనీ వార్తలు వినిపిస్తున్నాయి. వివిధ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసే పోలీసులు వారి ఎన్నికలను మాత్రం కరీంనగర్ శివారులోని ఓ ఫామ్ హౌస్ లో వేదిక ఏర్పాటు చేసుకొని హామీల వర్షం కురిపించారనే చర్చా కొనసాగుతుంది. అవసరం లేని బహుమతులు, వాగ్దానాలు చేసి జిల్లాలో పెత్తనం చేస్తున్న ఆ వర్గం చివరకు అధ్యక్ష పదవి సొంతం చేసుకుంది కానీ సరిగ్గా అక్కడే కథ మొత్తం అడ్డం తిరిగినట్లు సమాచారం.

కాస్టీ గుసగుసలు...

పోలీస్ అధికారుల సంఘం ఎన్నికలు కాస్టీగా మారాయని గుసగుసలు వినిపిస్తుండటంతో ఆ నోట,ఈ నోట పడి చివరకు పోలీస్ బాస్ దాకా చేరినట్లు సమాచారం...పోలీస్ అధికారుల సంఘం ఎన్నికలు గెలిచేందుకు ఒక వర్గం విచ్చలవిడిగా ఖర్చు చేసి అందరికీ బహుమతులు ఇచ్చి ఎన్నికైనట్లు తెలుసుకున్న పోలీస్ బాస్ దానికి సంబంధించిన వ్యవహారాన్ని విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. పోలీసు అధికారుల సంఘం ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కొందరు అధికారులు వారి పెత్తనం కొనసాగించుకునేందుకు ఎన్నికలను వారికి అనుకూలంగా మార్చుకునేందుకు విపరీతంగా ఖర్చు చేసినట్లు బట్ట బయలు కావడంతో, పోలీసు అధికారుల సంఘం ఎన్నికలను రద్దు చేస్తూ పోలీస్ బాస్ నిర్ణయం తీసుకున్నారనీ విశ్వనీయ సమాచారం మేరకు తెలుస్తోంది.



అక్రమార్కులకు ఎమ్మెల్యే అండదండలు

బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

ధాన్యం కొనుగోళ్లలో రూ.700 కోట్ల కుంభకోణం

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలపై ఈడీ, సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజకవర్గంలో హెచ్ అండ్ టీ గోదాముల ద్వారా కరీఫ్, రబీ సీజన్లలో జరిగిన ధాన్యం కొనుగోళ్లలో సుమారు రూ.700 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులు, కొందరు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారని విమర్శించారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి 290 క్వింటాళ్ల ధాన్యం లోడ్‌కు రూ.18 వేల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎఫ్‌సీఐ అన్ని ఖర్చులు భరిస్తున్నప్పటికీ రైతులపై అదనపు భారం మోపడం దారుణమన్నారు. ఒక్కో లారీపై రైతు రూ.18 వేల వరకు నష్టపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.సీఎంఆర్ ధాన్యాన్ని గోదాముల్లో అన్‌లోడ్ చేయకుండా నిరక్ష్యం చేస్తున్న నిర్వాహకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గోదాముల వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్ల అధికారులకు కనిపించడం లేదా అని నిలదీశారు. అధికారులు కుమ్మక్కు కాకపోతే సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లులపై, ధాన్యాన్ని స్వీకరించని గోదాం నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రం నుంచి గోదాం వరకు, వడ్ల గింజ బియ్యంగా మారే ప్రతి దశలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ఈడీ , సీబీఐ, విజిలెన్స్, కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. దోషులపై సమగ్ర దర్యాప్తు జరిపించి శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని, ఎలాంటి బెదిరింపులకు లొంగబోమని, రైతుల ప్రయోజనాల కోసం చివరి వరకు పోరాడతామని గొట్టిముక్కుల సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్, కాసాగోని నిర్మల, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రఫీక్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రంజా, కొల్లూరి సంతోష్, బండారి లత, మెండే శంకరయ్య, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, పెరక రమేష్, ఏనుగు రాజిరెడ్డి, మారం రమేష్, దాసరి వెంకటేష్, నల్లవెల్లి శంకర్, వడ్లకొండ శశివర్ధన్, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు, వీరగోని కిరణ్, కొత్తూరు సంపత్, సుబ్బని సురేష్, రమేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఈర్ల ప్రశాంత్, ఈనెంకా వెంకటేష్, కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజక్షన్ల ద్వారా మత్తుకు బానిస అవుతున్న యువకులు

ముగ్గురిపై కేసు నమోదు

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించొద్దని

మెడికల్ షాపులకు ఏసీపీ హెచ్చరిక

మంథని రూరల్ ప్రభాతవార్త:



గంజాయి దొరకకపోవటంతో యువకులు ఇంజక్షన్ ద్వారా టాబ్లెట్ల ద్వారా మత్తును సేవిస్తున్నారని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంగళవారం మంథని పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ, సోమవారం రాత్రి మంథని పట్టణంలోని చెరువు కట్టపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా కనిపించారని తెలిపారు. వారిని తనిఖీ చేయగా టాబ్లెట్లు, సిరంజీలు లభించినట్లు చెప్పారు. అనంతరం వారిని విచారించగా, వారికి గంజాయి సేవించే అలవాటు ఉందని, ప్రస్తుతం గంజాయి లభించకపోవడంతో మత్తు కోసం మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసిన కొన్ని టాబ్లెట్లను నీటిలో కలిపి ఇంజక్షన్ ద్వారా తీసుకుం టున్నట్లు వెల్లడించినట్లు తెలి పారు.ఈ ఘటనపై ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ చేపడు తున్నామని ఏసీపీ పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్ షాపుల యజమానులు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మైనర్లకు లేదా అనుమానాస్పద వ్యక్తులకు టాబ్లెట్లు విక్రయించవద్దని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు కొనసాగిస్తుందని, ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ మడత రమేష్ విజ్ఞప్తి చేశారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

120 గ్రాముల గంజాయి స్వాధీనం

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి తెచ్చి, విక్రయిస్తున్న నలుగురు యువకులను టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలనకై పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా నిర్వహించారు.ఈ క్రమంలో మోతె రోడ్డులోని స్మశానవాటిక ఎదురుగా గంజాయి విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న లింగంపేటకు చెందిన జవ్వాజి తేజ, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన గజ్జల అజయ్, లక్ష్మీపూర్ వాసి ఆలకుంట్ల గణేష్,తులసి నగర్‌కు చెందిన ఎల్ల మనోజ్ లను అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో వారిని తనిఖీ చేయగా,వారి వద్ద నుంచి 120 గ్రాముల గంజాయి లభ్యమైంది.స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి,కేసు నమోదు చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.పట్టణంలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

దళారీలు వద్దు నేరుగా కలవండి

తహసిల్దార్ వనజ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలో రైతులు భూ సమస్యల పరిష్కారానికి దళారులతో కాకుండా నేరుగా వచ్చి కలవాలని తహసిల్దార్ వనజ అన్నారు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేక రులతో మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తాము



ఎల్లప్పుడూ కార్యాలయంలో అందుబాటులో ఉంటామని అవసరమున్న ప్రతి రైతు నేరుగా వచ్చి కలవాలని ఎలాంటి మధ్యవర్తులతో సంప్రదింపులు లేకుండా నేరుగా పని చేసుకోవాలని ఆమె తెలిపారు భూ సమస్యల పరిష్కారంలో మధ్యవర్తులు గాని ఇతరులు గాని ఎలాంటి అక్రమాలు పాల్పడిన తాము చట్టపరంగ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేరాలు-దారుణాలు

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఐదుగురి అరెస్టు.. .. రూ.25,020 నగదు, 3 బైక్‌లు స్వాధీనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న బొంకూర్ గ్రామ శివారులో రైల్వే ట్రాక్ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదు గురిని సుల్తానాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 25,020 నగదు, 52 పేకముక్కలు, ఐదు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు చిన్న బొంకూర్ శివారులోని ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు మూడు ముక్కలాట పేరిట నగదుతో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ చంద్రకుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడి నిర్వహించారు.ఘటనాస్థలంలో పూసల గ్రామానికి చెందిన నిమ్మల అనిల్, చొప్పరి రాకేష్, చొప్పరి రాజు, కొమ్ము శ్రీకాంత్, పూసల సాంబమూర్తి పేకాట ఆడుతున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.25,020 నగదు, 52 పేకముక్కలు, ఐదు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్‌సైకిళ్లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై తెలంగాణ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు వెల్లడించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మెట్‌పల్లిలో ఆర్టీసీ బస్సు ప్రమాదం చెట్టును ఢీకొన్న ఎలక్ట్రిక్ బస్సు

ఎనిమిది మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి సీరియస్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులు గాయపడగా, వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు నిజామాబాద్ నుంచి ఉదయం 3 గంటలకు బయలుదేరి వస్తుండగా, మెట్‌పల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు బస్సు ముందు భాగం దెబ్బతింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌ల ద్వారా మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారు.డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు సమాచారం.

స్కూల్ బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

డ్రైవర్‌పై కేసు నమోదు

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్ రోడ్డులో మంగళవారం ఆర్టీసీ బస్సు, స్కూల్ బస్సును ఢీకొన్న ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. తిప్పన్నపేటకు చెందిన చక్రాల సుదర్శన్ తక్షశిల హైస్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకుని పికప్ పాయింట్ నుంచి కృష్ణనగర్‌లోని పాఠశాలకు వెళ్తుండగా, పాత బస్టాండ్ వైపు నుంచి న్యూ బస్టాండ్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చి వేగంగా ఢీకొట్టింది.ఆర్టీసీ బస్సు డ్రైవర్ మారంపల్లి నరేష్ నిరక్ష్య,అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగిందని సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం.సుప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు.విద్యార్థులు, ప్రయాణికులతో వెళ్లే వాహనాల సమీపంలో డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ హెచ్చరించారు.



సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫార్మ్‌పాండ్లు, సోక్‌పిట్లు, నిర్మాణానికి రైతులు ముందుకు రావాలి

పైడిమడుగులో ఫార్మ్‌పాండ్, రీచార్జ్ బోర్‌వెల్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు భూమిపూజ

కమ్యూనిటీ సోక్‌పిట్ పనుల పరిశీలన

జోగిన్‌పెల్లిలో వీవో భవనం, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్

అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి





కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : సూపర్ ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్య క్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఫార్మ్‌పాండ్‌కు భూమిపూజ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అనంతరం రీచార్జ్ బోర్‌వెల్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రతి వర్షపు నీటి బొట్టును భూగర్భంలోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీ.బీ.జీ.ఆర్. ఏ.ఎం. నిధులతో గ్రామాల్లో ఫార్మ్‌పాండ్లు, సోక్‌పిట్లు, ఉట్ట కుంటలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ పొలాల్లో ఫార్మ్‌పాండ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫార్మ్‌పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం వల్ల పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందు బాటులో ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరిగి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం కోరుట్ల మండలం జోగిన్‌పెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం మరియు అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వీవో భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

శాఖల సమన్వయంతో కార్యాచరణకు శ్రీకారం

ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు,

ఘన వ్యర్థాల నిర్వహణ, నిధుల వినియోగంపై

సర్పంచ్‌లకు అధికారుల దిశానిర్దేశం



భీమారం, ప్రభాతవార్త: గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థ వంతంగా అమలు చేయాలని భీమారం మండల ఎంపీడీఓ పి. నీరజ సూచించారు. మంగళవారం భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్‌లకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, గ్రామీణ పారిశుద్ధం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీబీజీఆర్ఏఎం నిధుల వినియోగం తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశం జరిగింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, వైద్య వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా తప్పనిసరిగా వేరు చేసే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబంలో చెత్త వర్గీకరణ అలవాటు పెంపొం దించేందుకు గ్రామసభలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, సర్పంచ్‌ల పదవీకాలం చివరి సంవత్సరంలో పనులు ప్రారంభిస్తే పూర్తిచేయడం కష్టమవుతుందని, ఇప్పటి నుంచే గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం, తహసీల్దార్ వరంధన్, మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కీర్తికుమారి, వెటర్నరీ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివానీ, హౌసింగ్ ఏఈ హర్షిత, విద్యుత్ శాఖ ఏఈ బండారి అశోక్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, శైనీ మాథ్యూ, ఏపీవో నవీన్, హెల్త్ సూపర్వైజర్ జె. పుష్ప, సంఘ రత్నాకర్‌తో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భీమారంలో ఎరువుల దుకాణాల తనిఖీలు

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారి కీర్తి కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అధికారులు సూచించారు.



కోరుట్ల వార్త



కథలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

కథలాపూర్, ప్రభాతవార్త :



కథలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటేశం, మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి వెంకటరమణ రెడ్డికి మాతృవియోగం..

పరామర్శించిన గంగాడి..



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: బీజేపీ మండల అధ్యక్షుడు, పాతర్లపల్లి గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి అనసూయమ్మ ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలుసుకున్న స్థానిక ప్రజలు, బీజేపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, పలువురు బీజేపీ నాయకులతో కలిసి ఈరోజు పాతర్లపల్లిలోని వెంకటరమణ రెడ్డి నివాసానికి వెళ్లారు. ముందుగా అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వెంకటరమణ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. అనసూర్యమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని, మాతృమూర్తిని కోల్పోయిన వెంకటరమణ రెడ్డికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో పార్టీ మరియు నాయకత్వం వారికి అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి, తాళ్ల పాపి రెడ్డి, దొంతుల రాజ్ కుమార్,అశోక్ రెడ్డి, కోటేశ్వరరావు, రామ్ శివ,కోడం నవీన్, నందికొండ పాపి రెడ్డి, బైరెడ్డి తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులతో పాటు పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రస్తుత వర్షాలు విత్తనాలు వేసేందుకు అత్యంత అనుకూలం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలనే సాగు చేయాలని పెద్దపల్లి జిల్లా కలక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. వాతావరణ నిపుణులు, క్షేమటాలజిస్టులు అందించిన నివేదికల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో 2026 జూలై 28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రైతాంగం ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కంది, పెసర, నువ్వులు, పొద్దుతిరుగుడు, అలసంద, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పంటలను సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు విత్తనాలు వేసేందుకు అత్యంత అనుకూల సమయమని జిల్లా కలెక్టర్ సూచించారు. సకాలంలో విత్తనాలు వేయడం వల్ల నేలలో తగినంత తేమ లభించి పంటలు ఆరోగ్యంగా ఎదిగి మంచి దిగుబడులు వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు. ఆగస్టు 10 వరకు మోస్తరు వర్షాలు కురిసినప్పటికీ అవి చెరువులు నిండేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు ఉపయోగపడవని తెలిపారు. వీటిని నమ్ముకుని వరి వంటి పంటలు వేస్తే రైతులు దెబ్బతింటారని, ఆరుతడి పంటల సాగుకే రైతులు మొగ్గు చూపాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఈ అనుకూల వర్షాలను పూర్తిగా సద్వినియోగం చేసుకో వాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. భూముల రీ సర్వేలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా భూ సరిహద్దులపై ఉన్న వివాదాలు తగ్గడంతో పాటు, ఖచ్చితమైన భూ రికార్డులు రూపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ఎంఆర్వో పుష్పలత మాట్లాడుతూ.. రైతులకు సంబంధించిన భూ పత్రాలు సిద్ధంగా ఉంచుకుని సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. రీ సర్వే పూర్తయిన అనంతరం భూముల వివరాలు పారదర్శకంగా నమోదు చేయబడతాయని, భవిష్యత్‌లో భూములకు సంబంధించిన సమస్యలు తగ్గుముఖం పడుతాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలను ఘనంగా సన్మానించిన దావ వసంత సురేష్



సారంగాపూర్: ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్ తాండ గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బీఎల్‌వోలు స్వప్న, శ్యామల, ఆదిలక్ష్మిలను మంగళవారం జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఎస్ఐఆర్ ప్రక్రియను బాధ్యతగా తీసుకుని విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్‌వోలను హృదయ పూర్వకంగా అభినందించారు. ప్రజాస్వామ్యానికి బలమైన పునాది ఓటరు జాబితా అని, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో మరణించిన వ్యక్తుల పేర్లు, రెండు చోట్ల నమోదైన ఓట్లు వంటి అక్రమ నమోదులు తొలగించబడతాయని చెప్పారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకుని, ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.జగిత్యాల నియోజకవర్గంలో పనిచేస్తున్న బీఎల్‌వోలందరికీ బీఆర్ఎస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గ్రామాల్లోని బీఎల్‌వోలకు సహకరించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని బీఎల్‌వోలకు సహకరించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యంరావు, నాయకులు సాంబారి గంగాధర్, ఉపేందర్, వోడ్నాల జగన్, మహిపాల్, జలంధర్, ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, సుమన్, మహేష్, రమేష్, సతీష్, గంగాధర్ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బండరాయి పడి కూలి మృతి

మానకొండూర్ ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామంలో వ్యవసాయ బావిలో క్రీన్ సహాయంతో పుడిక తీస్తుండగా ప్రమాదవశాత్తు బండరాయి పడి రెడ్డి కొమురయ్య (55) అనే కూలి మృతి చెందినట్లు మంగళవారం తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం .. గంగిపల్లి గ్రామ సరిహద్దులో ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలో క్రేన్ సహాయంతో బావిలోని పుడికను తీస్తుండగా క్రేన్ డబ్బాలో నుండి ఓ బండరాయి ప్రమాదవశాత్తు జారీ బావిలో ఉన్న కొమురయ్య తలపై పడడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

సామాజిక సేవలో విద్యార్థులు ,యువత భాగస్వామ్యం అవ్వాలి

యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరీ శెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి,ప్రభాత వార్త

సామాజిక సేవలో విద్యార్థులు యువత నిరంతరం ముందుండి సమాజానికి ఎంతో గాను దోహదపడాలని యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా మహనీయులైన స్వామి వివేకానంద , జ్యోతిబాపూలే లను స్ఫూర్తిగా తీసుకొని తమ యొక్క లక్ష్యాలను సాధించాలని తద్వారా సమాజానికి ఎంతో గాను ఉపయోగపడ్డ వారు అవుతారని పేర్కొన్నారు. సామాజిక సేవతోనే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఆయన వెంట పలువురు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి వైపు మహిళలు

ముగిసిన ఇమిటేషన్ హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ మార్కెటింగ్ శిక్షణ

శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:మహిళలు నైపుణ్య శిక్షణతోనే ఆర్థికంగా ఎదుగుతారని మాజీ మున్సిపల్ చైర్మన్ తాడిపత్రి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారుపొన్నాల గార్డెన్‌లో ఇమిటేషన్ హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రియాంక రెడ్డి నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణార్థులకు వివిధ రకాల ఇమిటేషన్ హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీ, డిజైనింగ్, మార్కెటింగ్ మెళకువలపై నిపుణుల ద్వారా సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి హాజరై, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు నైపుణ్యాన్ని పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇమిటేషన్ హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ రంగంలో ప్రస్తుతం మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని ఇంటి నుంచే ఉపాధి ప్రారంభించవచ్చని తెలిపారు. డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించుకుంటే తమ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో మార్కెట్ చేయడంతో పాటు మెరుగైన ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మరింత విస్తరిస్తాయని ఆమె అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టి విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని శిక్షణార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన శిక్షణ సంస్థ నిర్వాహకులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్ ప్రియాంక రెడ్డి,ట్రైనర్ స్వాతి తో మహిళా శిక్షణార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో డెంగ్యూ కేసు నమోదు

ప్రభాతవార్త కోనరావుపేట



మండల కేంద్రంలో డెంగ్యూ కేసు నమోదైనట్లు వైద్యాధికారి నరేష్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన కైరికొండ అంజయ్య అనే వ్యక్తి ఆనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ దవాఖానలో చికిత్స పొందుతుండగా పరీక్షలు చేసిన వైద్యులు డెంగ్యూ వచ్చినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కాలనీలో జిల్లా వైద్య బృందం పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించమని పేర్కొన్నారు. ఇంటింటా తిరుగుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో ఉన్న టైర్లు, పనికిరాని వస్తువుల వంటి వాటిలో నీరు నిల్వ ఉంటే వాటిని శుభ్రం చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ధరిచేరవని వైద్యులు సూచించారు. ప్రజలు అందోళన చెందకుండా శుభ్రతను పాటించాలని వివరించారు. ఇక్కడ వైద్యాధికారులు నరేష్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

అధికారులు స్పందించి..యూరియా అందించి..

వార్తకథనానికి స్పందన

హర్షం వ్యక్తం చేసిన రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: యూప్‌లో యూరియా బస్తాలు బుక్ చేసుకోని సింగిల్ విండో సొసైటీకి వెళితే యూరియా బస్తాలు లేవని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో వార్త దినపత్రికలో యూరియా ఏదయా అనే శీర్షిక ప్రచురితం కాగా సింగిల్ విండో అధికారులు స్పందించారు. బుక్ చేసుకున్న రైతుల టోకెన్లను పరిశీలించి రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. దీంతో రైతులు సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

కోరుట్ల నియోజకవర్గంలో వైద్య సేవల బలోపేతానికి 19 వినతులు

మంత్రి దామోదర

రాజనర్సింహకు ప్రతిపాదనలు

అందజేసిన ఎమ్మెల్యే

డా. కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైద్య, ఆరోగ్య శాఖ రివ్యూ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజక వర్గ ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి సంబంధించిన 19 కీలక వినతిపత్రాలను మంత్రి కి సమర్పించి, పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజక వర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను ట్రాన్స్ఫర్ చేయ కుండా కొనసాగించాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే డాక్టర్ల కొరత కారణంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవు తున్నాయని, ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్లను ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేస్తే పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందని వివరించారు. కోరుట్ల ఏరియా హాస్పిటల్, మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్తో పాటు ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఖాళీ పోస్టులను రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. కోరుట్ల ఏరియా హాస్పిటల్కు ఈఎన్టీ, ఐసీయూ, ఎస్ఎన్సీయూ, ఆపరేషన్ థియేటర్, ఆర్థోపెడిక్, సర్జికల్ విభాగాలకు అవసరమైన ఆధునిక ఎక్విప్మెంట్ను, మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్కు ఓటీ హైడ్రాలిక్ టేబుల్స్, ఓటీ ల్యాంప్స్, బాయిల్స్ అపరేటస్, 600 ఎల్పీఎం పీఎస్ఏ ఆక్సిజన్ జనరేటర్, 60 కేవీ జనరేటర్ తదితర అత్యవసర మెడికల్ ఎక్విప్మెంట్ను మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసు కెళ్లారు. అదేవిధంగా కోరుట్ల ఏరియా హాస్పిటల్, మెట్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్పెషలిస్టులు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్, టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కోరుట్ల హాస్పిటల్లో శానిటేషన్ స్టాఫ్ను 34 నుంచి 55 మందికి, మెట్పల్లి హాస్పిటల్లో 31 నుంచి 54 మందికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. మెట్పల్లి 30 బెడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను 50 బెడ్ హాస్పిటల్గా అప్గ్రేడ్ చేయడంతో పాటు, కోరుట్ల 100 బెడ్ ఏరియా హాస్పిటల్కు అవసరమైన క్యాడర్ స్ట్రెంగ్త్ను పెంచాలని కోరారు. అలాగే కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్కు ప్రత్యేక అంబు లెన్స్, సెంట్రలైజ్డ్ ఆక్సిజన్ పైప్లైన్, రెండు బోర్వెల్లు, నూతన హాస్పిటల్ భవనానికి అవసరమైన స్టాఫ్, బెడ్లు, మెడికల్ ఎక్విప్మెంట్, ల్యాబ్ సౌకర్యాలు, మెడిసిన్స్, ఫర్నిచర్ వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని 17 హెల్త్ సబ్సెంటర్ భవనాల పూర్తి కోసం అదనపు ఫండ్స్ మంజూరు చేయాలని, కోరుట్ల మండలం మాధాపూర్ గ్రామంలో నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్సీ) ఏర్పాటు చేయాలని కూడా మంత్రి ని కోరారు. దీనివల్ల గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువలో అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే వివరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

దేశ రక్షణ, భావితరాల భవిష్యత్తే ప్రధాని మోదీ లక్ష్యం

ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్లో

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనూప్ రావు



మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త: దేశ రక్షణ భావితరాల భవిష్యత్తు లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు దూసుకుపోతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై అనూప్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్లో భాగంగా మెట్పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు నివాసంలో ఏర్పాటు చేసిన బీఎల్ఏ-2 కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా సముచిత గుర్తింపు లభిస్తుందని, దేశంలో ఎంతోమందిని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా తీర్చిదిద్దిన ఘనత బీజేపీకే దక్కుతుందని పేర్కొన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నరేంద్ర మోదీని ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా తీర్చిదిద్దిన పార్టీ బీజేపీ అని అన్నారు. ప్రపంచ వేదికపై భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. దేశ రక్షణతో పాటు భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో పనిచేయాలని, వారి కృషిని పార్టీ ఎప్పటికీ మరవదని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ప్రక్రియ పార్టీ హెల్ప్డెస్క్ను సందర్శించి, బీఎల్ఏ-2 కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్, డిప్యూటీ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, కోయల్ కార్ లింగేశ్వర్, పుడుకారం కిషోర్ రెడ్డి, బొడ్ల నాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, కలికోట శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు కొయ్యల లక్ష్మణ్, లోలప్ అనిల్, ఐటీ సెల్ కన్వీనర్ పాస్కంటి శ్రీనివాస్, తల్లోజి భాస్కర్, కిషన్ మోర్చా అధ్యక్షుడు బొడ్ల అనిల్, గుంటుక హనుమాన్లు, గుంటుక సదాశివ్, దండిగ నరసయ్య, బొమ్మన రామస్వామి, సంబోజి వివేక్, భీమ్నాథ్ విజయ్తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేగుంట సర్పంచ్ ఉపసర్పంచ్ మధ్య వివాదం

తీవ్ర స్థాయికి చేరిన రాజకీయ విభేదాలు



మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో గ్రామ పంచాయతీలో పాలకవర్గం చేసిన ఒక తీర్మానం వివాదానికి కేంద్ర బిందు వైంది. ఇంతకీ ఆ ప్లెక్సీల్లో ఏముందంటే, " ప్లెక్సీలు, వాల్ రైటింగ్, వ్యాపార, వ్యక్తిగత, రాజకీయ ప్రకటనలు, పండుగల కొరకు ప్లెక్సీలు ఏర్పాటు చేసే వ్యక్తులు గ్రామ పంచాయతీ అనుమతి తీసుకుని నిర్ణీత చార్జీలు చెల్లించాలని అట్టి ప్లెక్సీలు, బోర్డులు మూడు రోజుల వరకు ఉచితమని ఆ తర్వాత చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని. తీర్మానం చేసారు. " ఇట్టి తీర్మానం నెల క్రితం చేసారు. ఇదే సమయంలో కొన్ని నెలల క్రితం ఉపసర్పంచ్ నందిని గ్రామంలో ఓ రెండు చోట్ల ప్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఇట్టి ప్లెక్సీలకు నిర్ణీత ఫీజు చెల్లించాలని లేని పక్షంలో అట్టి ప్లెక్సీలను తొలగిస్తామని సర్పంచ్ చెప్పడంతో వివాదం చెలరేగింది. పంచాయతీ కార్యదర్శి సిబ్బందిని వెంటబెట్టుకుని ప్లెక్సీలను తొలగించాడనికి వెళ్లడంతో ఉపసర్పంచ్ అడ్డుకోవడంతో వివాదం చినికి చినికి గాలివానగా మారింది. కాగా ఒకే పార్టీకి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్ గొడవలు పడడం విడ్డూరం. ఇకనైనా సర్పంచ్ ఉపసర్పంచ్ లు బేషజాలకు పోకుండా ఇలాంటి గొడవలు వదిలేసి ఊరి అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మెట్పల్లి వార్త

జ్ఞానోదయ కళాశాలలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళ వారం ఆషాడం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ డి. పద్మ, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ జంగిలి సునీత హాజరై విద్యార్థినులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆషాడ మాసం విశిష్టతను, గోరింటాకు సంప్ర దాయం ప్రాముఖ్యతను వివరించిన అతిథులు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థినులు గోరింటాకు అలంకరణలు, తో పాటు సాంస్కృతిక కార్య క్రమాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ ఇల్లేందుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ వెంకట్, అధ్యాపకురాళ్ల భవాని, స్వప్న మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నరహరి.



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: పీఆర్సీని వెంటనే అమలు చేయాలని డీ టీ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండలంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మూడు సంవత్సరాలుగా పీఆర్సీ పెండింగ్లో ఉందని, ఆరు డీఏలు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. దీనివల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందని, వెంటనే పీఆర్సీ కమిటీ రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య బీమా పథకం కోసం మే నెల నుంచి ప్రీమియం మినహాయింపులు ప్రారంభించారని, కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలు రూపొందించలేదని అన్నారు. వెంటనే ఉద్యోగులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేలా విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జీవో 25ను సవరించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని కోరారు. జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ, టెట్ పరీక్ష కేవలం ఉపాధ్యాయ అర్హత పరీక్ష మాత్రమేనని, కాబట్టి అర్హత మార్కులను తగ్గించి ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఓ.సి.లందరికీ ఒకే రీతిలో అర్హత మార్కులు నిర్ణయించాలని, అలాగే సంబంధిత సబ్జెక్టులోనే పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. వేణు, ఎం సమ్మిరెడ్డిలతో తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోక్సో నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సమర్థవంతమైన దర్యాప్తు, వేగవంతమైన విచారణతో నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై లైంగిక వేధింపుల (పోక్సో) కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ మంగళవారం సంచలన తీర్పు వెల్లడించారు.సిరిసిల్లకు చెందిన బుర్ల చంద్రశేఖర్ అనే వ్యక్తి మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేశాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్సైలు రవీందర్ నాయుడు, శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదనలు వినిపించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడు బుర్ల చంద్రశేఖర్‌కు 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధించారు.నేరం చేసిన వారు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. పకడ్బందిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి, ప్రస్తుత సీఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, కోర్టు మానిటరింగ్ ఎస్సైలు రవీందర్ నాయుడు, శ్రవణ్, సిబ్బంది జనార్ధన్, నవీన్, వెన్నెలలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు:

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా రక్షి ంచేందుకు మరియు జిల్లాలో డ్రగ్స్ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే తీవ్ర అనర్థాలపై యువతకు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనుమానాస్పద ప్రాంతాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచి తనిఖీలు చేపట్టాలని సూచించారు. అలాగే, డ్రగ్స్‌కు బానిసలైన వారిని గుర్తించి వారికి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూషతో పాటు మున్సిపల్, విద్యా, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్ వాడి పిల్లలకు కుర్చీల బహుకరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని తాళ్లపల్లె అంగన్ వాడి కేంద్రములో ఉన్న చిన్నారులకు మంగళవారం కుర్చీలు అందించారు.దాదాపు15మంది పిల్లలకు పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు ఎడ్మల హన్మంతరెడ్డి అందించినట్లు ఉపాధ్యాయురాలు స్వప్న పేర్కొంది.చిన్నారులకు సాయమందించిన ఎడ్మల హన్మంతరెడ్డికి ఉపాధ్యాయురాలు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పిట్ల రాములు (41) ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. నాలుగు నెలల క్రితం మహేంద్ర ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్ మరియు గడ్డి కట్టల మిషన్‌ను రుణంపై తీసుకున్నాడు. ఆశించిన స్థాయిలో పని లభించి రుణం చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భార్య పిట్ల హైమావతి ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని మండల ప్రత్యేక అధికారి రామ కృష్ణ పేర్కొన్నారు.మండలములోని ముస్కానిపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.వానకాలం సాగు,ఎల్ నినో ప్రభావాన్ని రైతులు గమనించి సాగు చేయాలన్నారు తిరుగుడు,ఆముదం, పంటలు సాగు చేయాలన్నారు.రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉంటుందన్నారు.నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి,ఎంపిడివో మరియు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులకు మంగళవారము వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య ఆధ్వర్యంలో వైద్యులు అరుణ అఖిల్ తోపాటు వైద్య సిబ్బంది విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, దంతాలు, తదితర రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ కు సంబంధించిన మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబుజాన్, సుమలత, సుహాసిని, మంజులతో పాటు వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్లీత కడువులోపు జల సంరక్షణ పనులు పూర్తి చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎలినినో నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న జల సంరక్షణ పనులు నిర్లీత గడువులోపు ఆయా గ్రామాల సర్పంచ్ లు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్పంచ్ ల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ, ఎంపీడీవో అనముల రాజేందర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు జల సంరక్షణ లో భాగంగా గ్రామాల్లో చేపట్టిన ఇంకుడు గుంతలు, బోర్ రీఛార్జిలు, ఫామ్ ఫండ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. అనుకున్న లక్ష్యం మేరకు ఆయా గ్రామాల సర్పంచులు ముందస్తుగా పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా మండలం ముందుండే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్, ఏపీవో అరుణ, ఏపీఎం జయసుధ, హౌసింగ్ ఏఈ భవ్య, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్, గ్రిడ్, సెస్, ఏఈలు వేణు, భరత్, ప్రేమ్ సాగర్, ఆనంద్ కుమార్ లతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మంగళవారం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా కాలేయ వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమం, ర్యాలీ మరియు వైద్య సిబ్బందికి ప్రత్యేక హెపటైటిస్‌బి టీకా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం "హెపటైటిస్: నివారణే మన లక్ష్యం" అనే ప్రధాన అంశంతో ప్రజల్లో ఈ వ్యాధిపై పూర్తి చైతన్యం తెచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన సమయంలో వైద్యం పొందితే పూర్తి ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు.ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక టీకాలునిరంతరం రోగుల సేవలో ఉండే ఆరోగ్య సిబ్బంది ముందస్తు రక్షణ చర్యగా తప్పనిసరిగా హెపటైటిస్ బి టీకా తీసుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగానే ఆస్పత్రి సిబ్బంది కోసం ప్రత్యేకంగా నిర్ధారణ పరీక్షలు మరియు టీకా పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉప వైద్యాధికారి డాక్టర్ నాగేందర్ బాబు, ఆస్పత్రి నివాస వైద్య అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, విభాగ అధిపతి డాక్టర్ నాగన్న, డాక్టర్ వంశీధర్ తో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్, పలువురు వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది మరియు పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సిరిసిల్ల వార్త



అన్ని గ్రామాల ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వాలి



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలములోని తుర్కపల్లి గ్రామములో ఉన్న ఇసుక రిచ్ నుండి అన్ని గ్రామాల ట్రాక్టర్ లకు ఇసుక పర్మిషన్ ఇవ్వాలని ముస్తాబాద్, పోతుగల్, చికోడ్, నామాపూర్, చిప్పలపెల్లి గ్రామాల ట్రాక్టర్ యూనియన్ సభ్యులు మంగళవారం మండల తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ కు వినతిపత్రం అందజేశారు.తుర్కపల్లె గ్రామములో ఉన్న ఇసుక రిచ్ నుండి గతములో ఇసుక ట్రాక్టర్ల కు ఏవిధముగా అనుమతులు ఇచ్చారో అదే మాదిరి అనుమతులు ఇవ్వాలని మండల ట్రాక్టర్ యునీయన్ నాయకులు కంపెల్లి శ్రీనివాస్ అన్నారు.మండలములో మానేరు వాగు అనేది కేవలం తుర్కపల్లె,అవునూర్ రామాలక్ష్మణ పల్లె గ్రామాలకే పరిమితం కాదు,ఆ గ్రామాల్లో ఉన్నంత మాత్రాన ఆ గ్రామాలకు చెందినది గా భావించడం సరి కాదని కంపెల్లి శ్రీనివాస్ కోరారు.మండలములోని 22 గ్రామాలకు ఇసుక. ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వాలి.అది కాకుండా కేవలం అవునూర్,తుర్కాపల్లె,రామా లక్ష్మణ పల్లె గ్రామాలకు ఇసుక అనుమతులు ఇస్తే ట్రాక్టర్ లను అడ్డుకుంటామని మండల ట్రాక్టర్ యూనియన్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమములో ట్రాక్టర్ యూనియన్ నాయకులు చెల్లపురం మహేందర్ రెడ్డి,చెంద్రం,నర్సింలు,తాళ్ళ శేఖర్ రెడ్డి,కొమురయ్య,ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలి.

.బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో నేరెళ్ల ఘటనలో మృతి చెందిన గంధం గోపాల్ కుటుంబ సభ్యులను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరెళ్ల ఘటన తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునే సంఘటన అని అన్నారు.ఆ సమయంలో అధికారంలో ఉన్న కుటుంబంలో తాను కూడా సభ్యురాలినని,అందుకు బాధితులకు క్షమాపణ చెబుతున్నానని పేర్కొన్నారు.ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన ప్రజలపై పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారని,ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులు,ధనదాహంతో ప్రాణాలు కోల్పోయేలా చేసిన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదనిప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని కోరారుఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నేరెళ్ల బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ మహమ్మద్ మజీద్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు సుమలత శర్మ, జిల్లా మహిళా నాయకురాలు, తంగళ్లపల్లి ఇంచార్జ్ చెరుకుపల్లి శైలజతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఫెర్టిలైజర్ షాపుల్లో ఏఓ ఆకస్మిక తనిఖీలు..

అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు
బీర్పూర్ ఏ.ఓ తిరుపతి హెచ్చరిక

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులలోని స్టాక్ రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు మరియు పురుగుల మందులు కొనుగోలు చేసే ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని వ్యాపారులను ఆదేశించారు. బిల్లులు లేకుండా ఎలాంటి పురుగుల మందులు గానీ, విత్తనాలు గానీ విక్రయించకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, విక్రయాలను



నిలిపివేసేందుకు స్టాప్ సేల్స్ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. రైతులను మోసం చేస్తే సహించేది లేదని తేల్చిచెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ అయ్యోరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాదరి అశోక్
జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, పట్టణ బీజేపీ ఎస్ఐఆర్ ఇంచార్జి మ్యాదరి అశోక్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మంగళవారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని తెలుసుకుని, ప్రజలకు అందిస్తున్న సేవలు, దరఖాస్తుల స్వీకరణ, నమోదు, సవరణల విధానంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మ్యాదరి అశోక్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించుకోవడం, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణలు, అవసరమైతే పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోని ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, పార్టీ నాయకులు గంగం ప్రవీణ్, పుల్ల రమేష్, సుమన్, మహేష్, సుగుణాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం 100వ ఎపిసోడ్

పూడూరు రైతు వేదికలో వేడుకలు
మంత్రి తుమ్మల చేతుల మీదుగా అభ్యుదయ రైతులకు సన్మానం
ఎల్నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దిశానిర్దేశం

కొడిమ్యాల, ప్రభాతవార్త: రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం వందో ఎపిసోడ్‌ను కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను కూడా అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల ప్రణాళిక, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ వంటి అంశాల్లో రైతు నేస్తం కార్యక్రమం అందిస్తున్న అవగాహన ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యాన పంటలు, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. 100వ ఎపిసోడ్ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమానికి నిరంతరం హాజరవుతూ శిక్షణలను సద్వినియోగం చేసుకున్న రైతులను



మంత్రి ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వెలుమల రామిరెడ్డి మంత్రి చేతుల మీదుగా ఘన సన్మానం అందుకున్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎల్‌నినో పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు, నీటి పొదుపు చర్యలు, ఆరుతడి పంటల సాగు, ప్రభుత్వ సూచనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన సీడ్ మేళాలో కందులు, వివిధ కూరగాయల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచి పంపిణీ చేశారు. మండల ఉద్యాన అధికారి మంజువని ఆయిల్ పామ్, కూరగాయల సాగులో ఉన్న అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఆధునిక సాగు విధానాలను వివరించారు. ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో విజయవంతమైన గుమ్మడిదారి వెంకట్, పడాల దేవేందర్ లను ఘనంగా సన్మానించి, వారి సాగు అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, హెచ్ఈవో అనిల్, అభ్యుదయ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మున్సిపల్ ప్రజాప్రతినిధులకు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈ ఎస్సీఐ), గచ్చిబౌలిలో నిర్వహించిన ఒక రోజు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పాలన, పట్టణాభివృద్ధి, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, స్థానిక సంస్థల పరిపాలన, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మున్సిపల్ సేవల మెరుగుదల, పట్టణ ప్రణాళిక, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధుల సామర్థ్యాలు మరింత మెరుగుపడి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో తోడ్పడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ తెలిపారు. శిక్షణలో పొందిన అవగాహనను జగిత్యాల పట్టణ అభివృద్ధికి వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ మేనేజర్ గణేష్ ఉన్నారు



జగిత్యాల వార్త



మోరపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో బాలసభ కార్యక్రమం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలసభ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి హుమేరా,ఉప సర్పంచ్ అగునూరి గంగారాజం పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పిల్లల సమస్యలు, పాఠశాల అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికల్లో చేర్చడమే బాలసభ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కుర్మ తిరుపతి,బొల్లె అనిల్, బొమ్మకంటి గంగాధర్,కొత్తకొండ లింగన్న,సంకోజి శేఖర్,అంగన్వాడీ సూపర్వైజర్ లావణ్య,ఏ ఎన్ఎం శిరీష,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, పద్మశాలి సంఘం అధ్యక్షులు సదానందం, రాజేశ్వర్ రావు,భాస్కర్,బేతి లింగారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సంకోజి రవీందర్,గ్రామ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో
అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రజా పరిషత్ (ఎంపిపి) జగిత్యాల కార్యాలయంలో మండల స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల ఎంపిపి ప్రత్యేక అధికారి, డిఎస్‌సిడిఓ శ్రీ కె. రాజకుమార్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. అనంతరం ఎంపిడిఓ శ్రీమతి వి. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీల్లో వెంటనే గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. రాబోయే 10 రోజుల్లో జలసిరి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులను కోరారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీమతి వి. విజయలక్ష్మి, ఎంపిఓ శ్రీమతి వాసవి, మండల పరిధిలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్, కంప్యూటర్ ఆర్టికల్స్ బహిరంగ వేలం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వినియోగానికి పనికిరాని విద్యుత్, కంప్యూటర్ ఆర్టికల్స్ బహిరంగ వేలం పారదర్శకంగా ముగిసింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్ పర్యవేక్షణలో యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు, సైదులు, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు మరియు కొనుగోలుదారులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సర్ పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదువుకు ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని అన్నారం, దేవంపల్లి గ్రామాలలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)పై ఎమ్మెల్యే సత్యనారాయణ నియోజకవర్గ ఇన్చార్జి కొండాల్ రెడ్డి తో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా కృషి చేయడంతో పాటు, అనర్హులు లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం మానకొండూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అత్యంత ప్రాధాన్యతమిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వసతి, భోజనం,



యూనిఫామ్ , పుస్తకాలు వంటి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానకొండూరు రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కిషన్ రావు , తాహశిల్దార్ విజయ్ కుమార్, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి,బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, తాళ్లపల్లి నరేష్, కోండ్ర సురేష్, కనకం అశోక్, మహేందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్ బీఎల్ఏలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు వేసుకోవాలి

-కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో మంగళవారం రోజున రైతు వేదికలలో రెండవ రోజు విత్తన మేళ కార్యక్రమం లో భాగంగా రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అనే కార్యక్రమాన్ని సుందరగిరి రైతు వేదికలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు చేయటం ద్వారా కలిగే లాభాలను రైతులకు తెలియజేయటం జరిగింది. వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలను, నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల్ని వేసుకోవాలని రైతులకు సూచనలు చేశారు.గ్రామ సర్పంచ్ జంగ శిరీష మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్స్ ప్రభుత్వం



ద్వారా అందించగలరు అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి,ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాజా కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వర్టులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల



మేరకు మంగళవారం మండలంలోని ప్రధాన రహదారులపై ఉన్న కాల్వార్టు లను, రహదారులను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని మానకొండూరు నుండి వెల్ది, లక్ష్మీపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కాల్వర్టు లు , అలాగే పచ్చునూర్ నుండి మానకొండూరు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కాల్వార్టు ల ను అధికారులు పరిశీలించారు. జిల్లా అధికారి వెంట ఆర్ అండ్ బి ఈ ఈ కుమారస్వామి, తాసిల్దార్ విజయ్ కుమార్, ఏఈ రాజశేఖర్, ఆర్ఐ అశోక్ ఉన్నారు.

అల్ఫోర్స్‌లో జగన్నాథుని రథయాత్ర

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల కరీంనగర్ భగత్ నగర్ లో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జగన్నాథ రథయాత్ర, పండరీపుర యాత్ర వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు గొప్ప ప్రదేశమన్నారు. జగన్నాథుని రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో జరిగే ఈ మహోత్సవంలో శ్రీజగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిల ఉత్సవ విగ్రహాలను అద్భుతమైన రథాలలో ఊరేగిస్తారని చెప్పారు. ఈ యాత్ర కులమత వర్గభేదాలకు అతీతంగా సమానత్వం, భక్తి, సేవాభావం మరియు ఐక్యతకు గొప్ప సూచికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ నలుమూలల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం ద్వారా దైవానుగ్రహం, పాప విమోచనం కలుగుతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

120 గ్రాముల గంజాయి స్వాధీనం

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:జగిత్యాల పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి తెచ్చి, విక్రయిస్తున్న నలుగురు యువకులను టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలనకై పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా నిర్వహించారు.ఈ క్రమంలో మోతె రోడ్డులోని స్మశానవాటిక ఎదురుగా గంజాయి విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న లింగంపేటకు



చెందిన జవ్వాజి తేజ, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన గజ్జల అజయ్, లక్ష్మీపూర్ వాసి ఆలకుంట్ల గణేష్,తులసి నగర్‌కు చెందిన ఎల్ల మనోజ్ లను అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో వారిని తనిఖీ చేయగా,వారి వద్ద నుంచి 120 గ్రాముల గంజాయి లభ్యమైంది.స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి,కేసు నమోదు చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.

కరీంనగర్ వార్త

శాతవాహనలో డిజిటల్ నైపుణ్యాలపై కార్యశాల

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో"ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలు - విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలు" అనే అంశంపై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. విద్యా సాధికారత కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ వేడుకకు ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి అధ్యక్షత వహించగా, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని వైస్ చాన్సలర్ పిలుపునిచ్చారు.అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక శాస్త్ర విద్యార్థులు ఎక్సెల్ సాఫ్ట్‌వేర్ తో పరిశోధన, డేటా విశ్లేషణలో ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని తెలిపారు. కన్వీనర్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు కంప్యూటర్ అనువర్తనాలను ఉపయోగించి పరిశోధనలలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి,ప్రాక్టీస్ చేయించారు.కార్యక్రమంలో డాక్టర్ డి. హరికాంత్, అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ అబ్రర్ ఉల్ బాకీ, కో కన్వీనర్లు డాక్టర్ డి. సత్యనారాయణ, డాక్టర్ కే. విద్యాసాగర్, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు.

ప్రకృతిని కాపాడుదాం..

భావితరాలను రక్షిద్దాం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ అవగాహన ర్యాలీ, మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 5, 6, 7, 8 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు."ప్రకృతిని కాపాడుదాం - భావితరాలను రక్షిద్దాం", "ఒక్క మొక్క - వెయ్యి ప్రాణాలకు ఆధారం" వంటి నినాదాలతో విద్యార్థులు జ్యోతినగర్ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు. ర్యాలీలో భాగంగా నివాసితులకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. వృక్షాల పెంపకం, ప్రకృతి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నివారణ, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎక్స్‌ప్లోరికా పాఠశాల చైర్మన్ డా. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అన్నారు. బాల్యం నుంచే విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. సమాజంలో చైతన్యం తెచ్చేలా విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలని పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనూకర్, వి.యు.ఎం. ప్రసాద్, ప్రసూన, ప్రాచి, రాకేష్, రష్మిత, ప్రిన్సిపాల్ శర్మిష్ట, ఉపాధ్యాయు, విద్యార్థులుపాల్గొన్నారు.

సర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

-- డిప్యూటి మేయర్ వై. సునీల్ రావు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చూడాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటి మేయర్ వై. సునీల్ రావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో బిఎల్ఏ 2 లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంఛార్జిలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్ష నిర్వహిస్తూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించాలని అన్నారు. ఓటరు జాబితా ప్రక్షాళనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త దీనిని ప్రజాసేవా కార్యక్రమంగా భావించి బాధ్యతతో పని చేయాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా పేరు లేని అర్హులైన ఓటర్ల వివరాలను ఫారం- 6 ద్వారా నమోదు, అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని, ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని, బూత్ స్థాయిలో సమన్వయంతో



పనిచేస్తూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయ,సహకారాలు అందించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ తూర్పాటి లక్ష్మిదుర్గ, నాయకులు నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, మంచికట్ల మురళి, శశిధర్, శ్రీనివాస్, వెంకటేష్, వాసు, సంపత్, ఓడ్నాల విజయ్, బొరగాల సారయ్య, యాల్ల సంజీవ రెడ్డి, బొడిగె రాధ, క్యాస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



జమ్మికుంట,హుజూరాబాద్, ప్రభాతవార్త: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను కలిసి హుజూరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవంగా జీవించాలనే మహోన్నత లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం దళిత బంధు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేలాది దళిత కుటుంబాలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు రెండో విడతను పూర్తిగా నిలిపివేసి, అర్హులైన వేలాది మంది లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే దళిత బంధు రెండో విడతను విడుదల చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ప్రయోజనాల దృష్ట్యాకాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారం, సుందిళ్ల ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరు ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందించాలి అని కోరారు. ఇసుక క్వారీల రాకపోకల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలు హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలలో ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని, దీంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఆయా మండలాల రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సరిగొమ్ముల పావని వెంకటేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ, షాదిముభారాక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు అండ

వీణవంక , ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదిముభారాక్ పథకాలు నిరుపేద కుటుంబాల ఆడబిడ్డ లకు ఆర్థిక భరోసా కలిగిస్తూ అండగా నిలుస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండలములోని పలుగ్రామాలకు ప్రభుత్వం నుండి 55 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరు కాగా,లబ్ధి దారులకు మంగళవారం అంద జేసేందుకు మండల కేంద్రంలో నీ ఎంపీపీ సమావేశమందిరం లో మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఏర్పాట్లు చెయ్యగా ,దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ఆయా గ్రామాల సర్పంచుల తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కె సి ఆర్ దూరదృష్టితో ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాది ముభారక్ పథకాలు వేలాది పేద కుటుంబాల ఆడబిడ్డ ల వివాహాల ఆర్థిక భరోసాగా నిలిచాయని అన్నారు..ఈ ప్రభుత్వంలో ఈ పథకాల అమలులో జాప్యం జరుగుతుందని విమర్శించారు.అంతేకాకుండా తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, వీణవంక,జమ్మికుంట రైతుల ప్రయోజనాల కోసం పెండింగ్ లో ఉన్న కల్వల ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని అన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి హుజురాబాద్ నియోజక వర్గ రైతులకు సాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు. దీనికి స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్ సర్పంచులు రాజకుమార్,తిరుపతి,సంపత్ రెడ్డి,మొగిలయ్య తో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



ఒక్క ఓటు మిస్ కావద్దు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి



జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ,4వ వార్డులకు చెందిన పోలింగ్ బూత్ లల్లో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి బీఎల్ఓలు, బీఎల్ఏలను కోరారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా ఇంటింటి సర్వే నిర్వహించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలు వైనదని, ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా అందరూ సమ న్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులుమడిపోజు రాజేష్, ఆడెపు దేవరాజ్, శివ పాల్గొన్నారు.

కమిషనర్ సార్ జర దేఖో...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పరిస్థితి జర దేఖో కమిషనర్ సార్ అని వార్డు ప్రజలు కోరారు.జమ్మికుంట పట్టణం లోని 17 వ వార్డులో చినుకు పడితే చిత్తడే అనే పరిస్థితి ఏర్పడింది. మేము ఎక్కడో మారు మూల ప్రాంతాల్లో లేము అని మున్సిపాలిటీ పరిదిలో ఉన్న కూడా మాకు సరైన రోడ్డు వ్యవస్థ కానీ సరైన డ్రైనేజీ వ్యవస్థ కానీ సరైన వసతులు లేవని వార్డు ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. వర్షాలు పడగానే ఇంటి ముందు నీళ్ళు నిలవడం,వెహికిల్స్ మీద ప్రయాణం చేసెటప్పుడు జారి పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సులు రావలన్న ఇబ్బందులకు గురి అవుతున్నామనీ మున్సిపల్ కమిషనర్ కానీ చైర్మన్ వెంటనే స్పందించి మా 17 వ వార్డును పట్టించుకొని మాకు సరైన రోడ్డు, డ్రైనేజి లను నిర్మించాలని 17వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నోటు బుక్కులు, పెన్నులు, కంపాస్ బాక్స్ లు పంపిణీ చేశారు. కాగా వీటిని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పోపా జిల్లా అధ్యక్షులు పోలు సత్యనారాయణ అందించగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల 45 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాడ్గుల సుధీన, ఏం. మమత, శాంతి, పి. శాంతి, లత, సిఆర్పి రంగు దామోదర చారి తదితరులు పాల్గొన్నారు.



భూ సంబంధిత దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు

పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



భూ సంబంధిత దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సేవలు, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని మంగళవారం పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం శాంతినగర్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా భూ రీసర్వే ప్రక్రియను నాణ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే మీసేవ ధ్రువపత్రాలను నిర్ణీత గడువులో జారీ చేయడంతో పాటు, భూ భారతి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి దరఖాస్తుదారునికి తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి, పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం శాంతినగర్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రతి ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాలను అవసరమైన వివరాలతో సేకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనుల్లో జాప్యానికి తావులేదు

గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

టీయూఎఫ్ఐడీసీ, డీఎంఎఫ్‌టీ నిధుల పనులపై సమీక్ష

విఠల్‌నగర్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

అభివృద్ధి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచన

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ, డీఎంఎఫ్‌టీ, ఇతర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని, ప్రతి పనిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. టీయూఎఫ్ఐడీసీ, డీఎంఎఫ్‌టీతో పాటు ఇతర నిధులతో చేపట్టిన ప్రతి పనిని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ప్రతి రూపాయి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఖర్చు కావాలని, పనులు ఆలస్యమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం గోదావరిఖని విఠల్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు అవసరమైన అదనపు గదులు, మరమ్మతులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను అంచనాలతో వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను అత్యవసరంగా చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సాగు విధానాలతో అధిక దిగుబడులు సాధించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: శాస్త్రీయ సాగు విధానాలతో అధిక దిగుబడులు సాధించాలని, రైతు నేస్తం 100వ వారంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణపై నిరంతర అవగాహన కల్పిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం విజయవంతంగా 99 వారాలు పూర్తి చేసుకుని 100వ వారంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని మంగళవారం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రైతు నేస్తం ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రైతులకు ప్రతి వారం వ్యవసాయ నిపుణుల ద్వారా అందుతున్న సూచనలు వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని అన్నారు. రైతులు శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపీ, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బహుళ పంటల రైతు మాదాసు భూమయ్య, ఆయిల్‌పామ్ రైతు జునేని శ్యాంసుందర్ రావు, అంతర పంటల రైతు గుర్రాల రాజయ్యతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం ఈశ్వర్ రెడ్డి, ప్రత్యూషను జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందించి సన్మానించారు. అనంతరం పెద్దపల్లి మండలం రాఘవపూర్‌లో నూతనంగా నిర్మించబోయే జిల్లా కోర్టు భవన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, అదనపు సంచాలకులు శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

అంతర్గాం, ప్రభాత వార్త : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడాలని అంతర్గాం మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఓ ఆకుల సంజీవ రావు అన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తిరుపతి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పై అధికారులతో సమీక్షించారు. జలశిరి కార్యక్రమం అమలు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమంలో పురోగతి సాధించాలంటే ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వేణు మాధవ్, మండల పర్యవేక్షకులు సాదుల రవీందర్,ఏ పి ఓ రమేష్, మండల వ్యవసాయ అధికారి సతీష్, అభినవ్,ఆయా గ్రామాల సర్పంచ్ లు అరుకుటి కొమురయ్య యాదవ్, దారవేణి సాయిరాం, గుమ్ముల మల్లేష్, గాదె స్రవంతి సుధాకర్, కొలిపాక చంద్రా రెడ్డి, లోకేష్, పంచాయతీ కార్యదర్శులు కమల, శ్రీలక్షి మ్మ, రవి కుమార్ పాల్గొన్నారు..



పెద్దపల్లి వార్త



జలసిరి పోస్టర్ ఆవిష్కరణ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల సిరి పోస్టర్ గంగారం గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి, చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ , ప్రజలు ఇండ్లలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూమిలో ఫార్మ్ పాండ్స్ మరియు ఊటకుంటల కొరకు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండీ షాబోద్దీన్, ఉప సర్పంచ్ మేడి అశోక్ గుడ్ల సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖాధికారి జి శారద

ఆగస్టు 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి శారద తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2026..27 విద్యా సంవత్సరానికి ఎసఎస్సి, ఇంటర్మీడియట్ కోర్సుల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కె లింగయ్య విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం 2026 జూన్ 29 నుండి ఆగస్టు 28 వరకు ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసిన అనంతరం, దరఖాస్తు ప్రతితో పాటు అవసరమైన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సంబంధిత అధ్యయన కేంద్రంలో సమర్పించాలని సూచించారు. ఎసఎస్సి, ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించాలని ఆశించే విద్యార్థులు, ఉద్యోగులు, చదువును మధ్యలో నిలిపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు. మరిన్ని వివరాల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త రామడుగు రవీందర్‌ను 9440415099 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

స్మశానంలో సౌకర్యాల కోసం పూలతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరి నది తీరంలోని హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం పూలు చల్లి వినూత్న నిరసన చేపట్టారు. స్మశానంలో మంచినీరు, విద్యుత్, రహదారి, ప్రహరీ గోడ వంటి కనీస సౌకర్యాలు లేక అంత్యక్రియలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మద్దెల దినేష్, అయిత శివకుమార్, దుర్గం నగేష్, గోలివాడ చంద్రకళ తెలిపారు.మూడేళ్లుగా రూపాయికే అంత్యక్రియల పథకాన్ని నిలిపివేయడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. రూ.40 లక్షలతో కొనుగోలు చేసిన గ్యాస్ దహన యంత్రం, రూ.60 లక్షలతో నిర్మించిన షెడ్డు వినియోగంలోకి రాక ప్రజాధనం వృథా అయిందని ఆరోపించారు. స్మశాన వాటిక ఎదురుగా ఉన్న సింగరేణి 10 ఎకరాల ఖాళీ స్థలాన్ని అభివృద్ధికి కేటాయించాలని, నిర్వహణ బాధ్యతను సింగరేణి యాజమాన్యానికి అప్పగించి ఉచిత సేవలు అందించాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో మండల శ్రీనివాస్, కంది సుజాత, సరిత లక్షి మ్మ, రమ, శశిలా, కొండూ రమాదేవి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పై హైకోర్టు తీర్పు చెంపపెట్టు

కమిషనర్ తొలగింపుకు హైకోర్టు ఆదేశాలు

శుభ పరిణామం హైడ్రాతో విధ్వంశాల సృష్టింపు

ఎదల ఇండ్లు కూల్చివేత తో వీదినపడ్డ కుటుంబాలు

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి



చొప్పదండి, ప్రభాతవార్త: చెరువుల రక్షణ ముసుగులో హైడ్రా సృష్టించిన విధ్వంసంతో నిరుపేదల ఇండ్లు నేలకు చాలామంది నిరుపేదలు రోడ్డున పడగా బి ఆర్ ఎస్ పార్టీ వారికి అండగా నిలిచి హైదరాబాదితుల పక్షాన న్యాయ పోరాటం చేసిన ఫలితంగా హైడ్రా కమిషనర్ ను తక్షణమే తొలగించాలంటూ హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు హైడ్రా కు చెంప పెట్టు అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, రామగుండం నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వం ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండిలో విలేకరులతో మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో హైకోర్టు తీర్పు సాక్ష్యంగా నిలిచిందన్నారు. కోర్టు ఆదేశాలిచ్చిన హైడ్రా కమిషనర్ వీరంగనాథ్ ఏకంగా ఏడాదిన్నర కాలంలో 63 కోర్టు ధిక్కరణ కేసులకు పాల్పడడం దారుణం అన్నారు. కోర్టు ఆదేశాలను వరుసగాధిక్కరించడం, స్వయంగా కోర్టుకు హాజరై ఇచ్చిన హామీలను సైతం పట్టించుకోకపోవడం, న్యాయవ్యవస్థను గౌరవించకపోవడం లాంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని హైడ్రా కమిషనర్ ను తక్షణమే తొల గించాలని సి ఎస్ కు హైకోర్టు స్పష్టం చేయడం ప్రజాస్వామ్య విజయమని రవీందర్ రెడ్డి పేర్కొ న్నారు. మొదటినుంచి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులు అనేకసార్లు పేదల ఇండ్లు కూల్చివేతపై పోరాటం చేయడం కాకుండా, ప్రభావిత ప్రాంతాల్లోని పేదలకు మద్దతుగా నిలుస్తూ వారికి ధైర్యాన్ని ఇస్తూ పేదల పక్షాన ప్రభుత్వంతో సమరం చేస్తూ హైడ్రా, మూసి బాధితుల పక్షాన న్యాయపోరాటం బిఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేసిందన్నారు. హైకోర్టు తీర్పును అమలుపరచాలని అప్పుడే న్యాయ వ్యవస్థ పై నమ్మకం, గౌరవం ఉంటుందని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో హైకోర్టు తీర్పు ద్వారా నియంతలకు తెలిసిందన్నారు. ఇది ముమ్మాటికి ఇండ్లు కోల్పోయిన నిరుపేదలు, బి ఆర్ ఎస్ పార్టీ విజయమని రవీందర్ రెడ్డి తెలిపారు.

నేడు కొండగట్టులో వరుణ యాగం మహా గిరి ప్రదక్షణ

పాల్గొననున్న మంత్రి పొన్నం ప్రభాకర్,

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల,ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో శ్రీ స్వామి వారి సన్నిధిలో చేపట్టే వరుణ యాగం కార్యక్రమానికి నేడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రానున్నారు, వరణుడు కరుణించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పచ్చని పొలాలతో వంటలు పండేలని కోరుతూ అంజన్న ఆలయంలో వరుణయాగం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు, అంతేకాకుండా బుధవారం పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుండి కొండగట్టు మహాగిరి ప్రదక్షణ కార్యక్రమానికి కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు, ఇప్పటికే కొండగట్టు గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి భక్తుల నుండి భారీ స్పందన లభించగా, బుధవారం మంత్రి ప్రభాకర్ ఎమ్మెల్యే సత్యం కూడా గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొననున్నారు, అనంతరం కొండ పైన శ్రీస్వామివారిని సన్నిధిలో పూజలు నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారైంది, దీంతో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం కొండగట్టు గిరి ప్రదక్షిణ దారిని పరిశీలన జరిపి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, దారిలో భక్తులకు తాగు నీటి సదుపాయం కూడా కల్పించాలన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, నేరెళ్ల సతీష్, తిరుపతి, ప్రకాష్ రెడ్డి, వినయ్, హరినాథ్, అనిల్, పాల్గొన్నారు

ఆశీర్వాద సభ విజయంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన జోష్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో చొప్పదండి కాంగ్రెస్ కార్యకర్తలను నూతన జోష్ ని నింపింది. ఈ మేరకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పిలుపుమేరకు నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలి రావడంతో సభా ప్రాంగణం కార్యకర్తలతో కళకళలాడింది. ఈ మేరకు ఇతర పార్టీకి చెందిన సర్పంచులు, నాయకులు ఆశీర్వాద సభకు హాజరై శ్రీనివాసరెడ్డిని ఆశీర్వదించడం గమనార్హం. ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున అభిమానమే హద్దుగా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సభ విజయవంతం కు శ్రీనివాస్ రెడ్డి కృషిని అభినందించారు.

ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు పై శిక్షణ



చొప్పదండి, ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన చొప్పదండి లో మంగళవారం ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు పై శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా. బి. రాంప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ క్రార్యాక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించి, వర్షాభావ పరిస్థితుల్లో ఇతర పంటలైన, తక్కువ కాల పరిమితి కలిగిన మొక్కజొన్న, అపరాలు, చిరు ధాన్యాలు నూనెగింజ పంటలు సాగు వైపు ముగ్గు చూపా లన్నారు.వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. ఉమారాణి అపరాలు, నూనెగింజల సాగు కు అనువైన రకాలు వాటి సాగులో సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారిణి రమ్యజ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



చొప్పదండి మునిసిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీని ఆదర్శ మునిసి పాలిటీగా తీర్చిదిద్దాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమైన సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పట్టణంలో ఎప్పటికప్పుడు సానిటేషన్ పనులు పూర్తి చేయడంతో పాటు మురికి నీటి కాలువలను శుభ్రం గ్లైమాగ్జిన్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ మందులు వాడలలో పిచికారి చేయాలని కోరారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోలవురి శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

భూభారతి సర్వేతో భూ సమస్యలు తగ్గుతాయి

చాలా ఏళ్లు పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం

ట్రైనీ కలెక్టర్ హరి ప్రసాద్



చొప్పదండి, ప్రభాతవార్త: చొప్పదండి మండల కేంద్రంలోని కోనేరుపల్లి గ్రామంలో జరుగుతున్న భూ భారతి రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం ట్రైనీ కలెక్టర్ పి. హరి ప్రసాద్ సందర్శించారు. ఈ కార్యక్రమం గురించి చొప్పదండి మండల రెవెన్యూ అధికారి పి. నవీన్ కుమార్ వివరించారు. ఈ సర్వే వలన చాలా వరకు భూ సంబంధిత సమస్యలు తగ్గి సంవత్స రాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, గిర్దావర్ త్రిపాల్ సింగ్, సర్వేయర్ శ్రీనివాస్, జి పి ఒ వీరేందర్, లైసెన్స్డ్ సర్వేయర్ లు మరియు రైతులు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టరీత్య చర్యలు

మల్యాల,ప్రభాతవార్త మల్యాల మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లను మంగళవారం మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తనిఖీ చేశారు, ఈ సందర్భంగా దుకాణాలలో స్టాకు, డిస్ప్లే బోర్డులను, బిల్లులను అమ్మకం, నిలువ రిజిస్టర్ లను పరిశీలించారు, యూరియా డిఎపి కాంప్లెక్స్ పొటాష్ ఎరువుల నిలువలను కూడా తనిఖీ చేసి, రైతులకు ఎంఆర్పి రేటు కంటే ఎక్కువ ధరకు అమ్మ రాదని అంతేకాకుండా బ్లాక్ లో అమ్మితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని దుకాణ డీలర్లకు హెచ్చరించారు, రైతులకు ఈపాస్ ద్వారానే అమ్మకాలు జరపాలని ఆయన సూచించారు,

నాలుగు లారీల వడ్లు.. రూ.48 లక్షల డబ్బులు

వడ్ల డబ్బుల కోసం రైతుల ఎదురుచూపులు..
ప్రభుత్వం, అధికారులు స్పందించాలని వేడుకోలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ మండలంలోని నూకలమర్రి, మల్లారం, మర్రిపల్లి గ్రామాలకు చెందిన రైతులు తమకు రావాల్సిన వడ్ల డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు లారీల వడ్లకు సంబంధించిన సుమారు రూ.48 లక్షల డబ్బులు తమకు రావాల్సి ఉందని, డబ్బులు అందక అప్పులు, పెట్టుబడుల విషయంలో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. నూకలమర్రి గ్రామానికి చెందిన గడీల తిరుపతి, మల్లారం గ్రామానికి చెందిన పురుషోత్తం రాజు, మర్రిపల్లి గ్రామానికి చెందిన పండుగు విక్రమ్, జాను తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన వడ్ల డబ్బులు ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే ఇప్పించి తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.వడ్లను కొనుగోలు కేంద్రాల నుంచి నాలుగు లారీల ద్వారా తరలించినప్పటికీ తమకు రావాల్సిన డబ్బులు ఇప్పటివరకు అందలేదని రైతులు పేర్కొన్నారు. ఈ నాలుగు లారీల వడ్లు ఎక్కడికి వెళ్లాయి? ఎక్కడ విక్రయించారు? వాటికి సంబంధించిన డబ్బులు ఎక్కడ ఉన్నాయి? అనే ప్రశ్నలు ప్రస్తుతం రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వడ్లను విజయవాడలో విక్రయించినట్లు సమాచారం ఉందని, అయితే దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.ఈ వ్యవహారంలో మధుకర్ సూత్రధారి, పాత్రధారి ఎవరు? నాలుగు లారీల వడ్ల విక్రయానికి సంబంధించిన సుమారు రూ.48 లక్షల డబ్బులు రైతులకు ఎందుకు అందలేదు? ఈ డబ్బులు ఎక్కడ ఉన్నాయి? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల నుంచి వడ్ల తరలింపు మొదలుకొని విక్రయం, చెల్లింపుల వరకు పూర్తి వివరాలను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.తమ సమస్యను పలుమార్లు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నాలుగు లారీల వడ్లకు సంబంధించిన రూ.48 లక్షల డబ్బుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, తమకు రావాల్సిన డబ్బులను తొందరగా ఇప్పించాలని రైతులు వేడుకుంటున్నారు.

రైతుల డబ్బులపై రగడ

రైతులకు రావాల్సిన వడ్ల డబ్బులు వెంటనే చెల్లించాలి
రాజకీయ విమర్శలు మానుకోవాలి
కాంగ్రెస్ నాయకులు



వేములవాడ రూరల్ ప్రభాత వార్త:వేములవాడ మండలంలోని మల్లారం, మరిపెల్లి, నూకలమర్రి గ్రామాలకు చెందిన రైతులు తమకు రావాల్సిన వడ్ల డబ్బులు సొసైటీలో జమ కాలేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ నిన్న చేపూరి మధుకర్ ఇంటికి వెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రైతులు తమకు రావాల్సిన డబ్బులను త్వరగా సొసైటీలో జమ చేయాలని కోరేందుకు వెళ్లిన విషయంపై టీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని వారు అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులు తమ సమస్యను పరిష్కరించుకునేందుకు ఎవరినైనా కలిసి తమకు రావాల్సిన డబ్బుల గురించి అడిగితే దానిని రాజకీయ అంశంగా మార్చడం ఎందుకని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే టీఆర్ఎస్ నాయకులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని నిలదీశారు.వడ్ల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, రైతులకు రావాల్సిన డబ్బులు అందడంలో జాప్యం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయని, ఈ అంశంపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.అదేవిధంగా తమ నాయకుడు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని విమర్శించడం సరికాదని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు టీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుసని, రాజకీయ విమర్శలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రైతులకు రావాల్సిన వడ్ల డబ్బులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం శ్రీనివాస్, శంకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం శ్రీకాంత్, ప్రభాకర్, సురేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయిన్పల్లి మండలంలో ఎస్ఐఆర్ ప్రత్యేక పరిశీలన

ఒక్క అర్హులైన ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకూడదు
వైద రామానుజం

బోయిన్ పల్లి మండలం / (ప్రభాత వార్త)

భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ మరియు ఎస్ఐఆర్ ప్రవాస్ యోజన బోయిన్పల్లి మండల ఇన్‌చార్జ్ వైద రామానుజం బోయిన్పల్లి మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ప్రత్యేక పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా పలు బూత్‌లను సందర్శించి, సంబంధిత బీఎల్ఓ (తీలివీ) అధికారులతో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటివరకు ఎలా కొనసాగిందో సమీక్షించారు. అలాగే ఆగస్టు 3వ తేదీలోపు ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తిచేసి, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం సంబంధిత ఎన్నికల అధికారులను కలిసి, ఆయా గ్రామాలలో బూత్ ల సంఖ్యను పరిశీలించి అవసరమైన చోట నమోదును పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తదుపరి భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల ప్రధాన కార్యవర్గం, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి ఇంటికి చేరుకోవాలని, ప్రతి అర్హులైన ఓటరుని ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని, ఏ ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

చందుర్తి / ప్రభాతవార్త



రైతులుఎల్ నివో ప్రభావం వలన వరి విస్తీర్ణం తగ్గించి ఆరుతడి పంటల సాగు చేయాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో మంగళ వారం ఆరుతడి పంటలను ప్రోత్సహించేందుకు రైతు వేదికలో నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ నీటితో సాగయ్యే పంటలైన పెసర,కంది ,మినుము కూరగాయలు ,నువ్వులు ఇతర ఆరుతడి పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు సద్విని చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు,ఏఈవో లు ప్రవీణ్,శారద, శ్వేత, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



ఆడిటోరియం పూర్తయ్యది ఎప్పుడో?

అసంపూర్తిగానే ఆడిటోరియం..
పాలకులకు ప్రభుత్వానికి పట్టింపేది!
ప్రభాత వార్త కోనరావుపేట



కొనరావుపేట మండల కేంద్రంలో ని బస్టాండ్ అవరులో గత ప్రభుత్వం 2017 లో ఆడిటోరియం నిర్మాణం చేపట్టారు కానీ గత 9 ఏళ్లగా అసంపూర్తిగా పనులు కొనసాగుతూనే ఉన్నాయి ఇప్పటివరకు కాంట్రాక్టర్ 55లక్షల నిధులు ఖర్చు చేసిన భవన నిర్మాణం పూర్తి కాలేదు అప్పటినుండి ఆడిటోరియం నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. పనులు సాగుతూనే ఉన్నా, ఇప్పటివరకు పూర్తి కాలేదు. పనులు సగంలోనే ఆగిపోవడంతో భవనం అలంకరణ పయంగా మారింది. కిటికీలు, తలుపులు, విద్యుత్, రంగులు లేకుండా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. మండల కేంద్రంలో వివాహాలు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడాల్సిన ఆడిటోరియం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చివెంటనే ఆడిటోరియాన్ని పూర్తి చేయాలి" గత ప్రభుత్వం మధ్యలోనే నిలిపిన ఈ ప్రభుత్వం అయినా పూర్తి చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎస్ఐఆర్ నిరక్ష్యం చేస్తే రేపు ఓటు కూడా కష్టమే

ప్రభాత వార్త కోనరావుపేట

తర్వాత చూసుకుందాం లే అని ఎన్యుమరేషన్ పత్రాన్ని పక్కన పెడుతున్నారా? అయితే జాగ్రత్త రేపు మీ పిల్లలు కొత్త ఓటరుగా నమోదు కావాలన్నా, మీ ఓటు బదిలీ చేసుకోవాలన్నా ఇదేఎస్ఐఆర్!!2026జాబితా కీలకంగా మారనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణలో అధికారులు2002 ఓటర్ల జాబితాతో వివరాలను లింక్ చేస్తున్నారు. కానీ 2002లో ఆ రోజు దీనిపై అవగాహన లేక చాలామంది పట్టించుకోలేదు. ఇప్పుడు ఆ ప్రభావం వారి సంతానంపై పడుతోంది. అప్పటి జాబితాలో తమ పేరుగానీ, తల్లిదండ్రుల పేరుగానీ లేకపోవడంతో ఈసారి ఎన్యుమరేషన్ ఫారం నింపడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారు ఈసీ గుర్తించిన గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా జత చేయాల్సి ఉంటుంది.ఎన్నికల అధికారులు స్పష్టంగా చెబుతున్నారు "ఇప్పుడు నిరక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. భవిష్యత్ తరాలు ఓటరుగా గుర్తింపు పొందాలంటే ఈ జాబితాలో పేరు ఉండాల్సిందే."

కొత్త ఓటరుకు కూడా ఇదే రూల్

ఇకపై ఫారం6 ఇచ్చేటప్పుడు చిరునామా రుజువులతో పాటు ఎస్ఐఆర్ అప్పటి డిక్లరేషన్ కూడా ఇవ్వాలి. అందులో తల్లిదండ్రులు లేదా తాత, నాయనమ్మల్లో ఒకరి వివరాలు రాయాలి. ఇతర రాష్ట్రం నుంచి ఓటు బదిలీ చేసుకునే వారు ఫారం8తో పాటు ఎస్ఐఆర్ డిక్లరేషన్ ఇస్తేనే బదిలీ అవుతుంది.కాబట్టి ఎస్ఐఆర్2026ను సీరియస్ గా తీసుకోండి. ఈ ఒక్క పత్రం మీ భవిష్యత్ ఓటు హక్కుకు బీమా లాంటిది గడువు దగ్గర వస్తుంది కనుక వెంటనే పూర్తి చేయాలని అధికారులు కోరుతున్నారు.

బోయిన్‌పల్లి బీసీ కాలనీలో అధ్వానంగా మారిన రోడ్లు

చినుకు పడితే చిత్తడే అన్నట్లు కనిపిస్తున్న వైనం

బోయిన్ పల్లి (ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో చిన్నపాటి వర్షానికి పూర్తిస్థాయిలో అధ్వానంగా రోడ్లు మారాయని పలువురు సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోయిన్ పల్లి గ్రామంలో బీసీ కాలనీలోని సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే రోడ్ల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. పలువురు బీసీ కాలనీ వాసులు రోడ్లపై నీళ్లు ఎలా వస్తున్నాయో చూపుతూ తెలిపారు.



వర్ష బావ పరిస్థితుల్లో రైతులు అరుతడి పంటలు వేయాలి

విత్తనమేలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త

వర్ష బావ పరిస్థితిలో రైతులు అరుతడి పంటలు వేసి లబ్ధి పొందాలనిప్రభుత్వం అందిస్తున్న విత్తనమేలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రామగిరి మండలంసుందిల్ల రైతువేదికలో అరుతడి పంటలకు సంబంధించిన విత్తనమేల నిర్వహించారు. విత్తన మేళాలో కందులు, ఆముదము మరియు కూరగాయ విత్తనాలకు ప్రదర్శించడం జరిగింది. ఎల్ నినో ప్రభావం వల్ల సాగు కానీ భూములలో సాగు చేయడానికి కంది సబ్సిడీపై అందుబాటులో కలదని అదేవిధంగా ఆముదపు వేయవలసిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వడంతో పాటు కంపెనీ చేత బై బ్యాక్ (కోనిపించే) అవకాశం ఉందని తెలిపారు. కావున కందులు మరియు ఆముదం వేసే రైతులు సమీప



వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ విత్తన ప్రదర్శనలో సుందిళ్ల సర్పంచి ముసుకుల నరేందర్ రెడ్డి, చందనాపూర్ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక, పంచాయతీ కార్యదర్శి రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలి

బీఎస్పీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్

ఢిల్లీ జంతర్ మంతర్ లో దళిత గిరిజనుల ధర్నా పాల్గొన్న సంపత్

ముత్తారం, ప్రభాతవార్త:

చేవెళ్ల డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని బీఎస్పీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ లో సోమవారం జరిగిన దళిత గిరిజనుల ధర్నాలో దళిత,



గిరిజనుల ఆహ్వానం మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్నా దళితులకు చేసిన వాగ్దానాలను విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు. ముఖ్యంగా అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తానని చేవెళ్ల డిక్లరేషన్ లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ లో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి లబ్ధి పొందాలి

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనుష

ముత్తారం రైతు వేదికలో విత్తనమేళా నిర్వహణ



ముత్తారం, ప్రభాతవార్త: వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు లబ్ధి పొందాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె అనుష కోరారు. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తనమేళా నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ఎల్నీనో ప్రభావం కంటిన్జెన్సీ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈ విత్తనమేళా నిర్వహించినట్లు తెలిపారు. ఆరుతడి పంటలకు అనుగుణంగా ఉండే విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నేలను ఎక్కడా ఖాళీగా ఉంచకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఆ విధంగా పండించిన పంటలను విక్రయించే సమయంలో ప్రభుత్వము నుండి తగిన సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే.మనీషా, బి.శశిధర్, రైతులు పాల్గొన్నారు. .

అక్రమ పట్టాదారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముందు ధర్నా

మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను

ముత్తారం, ప్రభాతవార్త: అక్రమ పట్టాదారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను హెచ్చరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామంలో 59, 113 సర్వే నంబర్ల భూములపై జిల్లా కలెక్టర్ గత నెల 25న అక్రమ పట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వాలను, అధికారులను మోసం చేసిన అక్రమ పట్టాదారులపై చర్యలు తీసుకుని, ప్రజాధనాన్ని రికవరీ చేస్తామని చెప్పి నెల రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఎందుకోసం, ఎవరికోసం ఈ అక్రమ పట్టాదారులను ఎవరు కాపాడుతున్నారని ప్రశ్నించారు. వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. కలెక్టర్ చెప్పిన విధంగా అధికారులు స్పందించి అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందు మళ్లీ ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు.

వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథనిలోనే కొనసాగించాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథని పట్టణంలోనే కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మంథని రెవిన్యూ డివిజినల్ అధికారికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో నిర్వహించబడుతున్న వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని రైతు వేదికలోకి మార్చడం సరికాదని అన్నారు. ఇప్పటికే మంథని లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రానికి తరలించాలరని ఇప్పుడు వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని శిధిలావస్థలో ఉన్నదని కారణంతో పక్క గ్రామానికి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని అన్నారు. రైతులు పనుల నిమిత్తం 3 కిలోమీటర్లు వెళ్ళాల్సిన పరిస్థితి ఉన్నదని మండలంలోని అనేక గ్రామాలనుండి వచ్చే రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేసారు. మండల కేంద్రాన్ని విస్మరించి పక్క గ్రామానికి తరలించడం ఎంతవరకు సమజసం అని ప్రశ్నించారు. మండలంలోని 35 గ్రామాల నుండి ఆఫీస్ అడ్రస్ తెలియక గందర గోలానికి గురి అవుతున్నారని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయం తో పాటు వివిధ శాఖల కార్యాలయలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయన్నారు.వ్యవసాయ శాఖా కార్యాలయాన్ని పక్క గ్రామానికి తరలించడం ఏమిటి అని రైతులు అంటే అంత చిన్న చూపు ఎందుకు అని మండి పడ్డాడు. రైతుల సంక్షేమాన్ని, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని మంత్రి శ్రీధర్ బాబు దృష్టి సారించి తరలించిన కార్యాలయాన్ని మంథనిలో పునరుద్దరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి ఏల్పుల సురేష్, వ్యవసాయ శాఖా కార్మిక సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి, నాయకులు మంథని కిష్టస్వామి ఉప్పు రమేష్, ఇరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం నవాబ్ పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని బుడగ జంగం కాలనీకి చెందిన బోడకుర్తి సుజాత (22)సంవత్సరాల యువతి మంగళవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.తల్లిదండ్రులు ఊరికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేకపోవడంతో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. యువతి ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు రామగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంథని వార్త



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణ

రామగిరి ప్రభాతవార్త



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు.వారు మంగళ వారం సింగరేణి రామగుండం 3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో పర్యటించారు. వారికి జి.యం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు స్వాగతం పలికారు.అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, జిడికె10 గని పనుల పురోగతి, ఆర్.జి.కోల్ మైన్ మొదలగు అంశాలపై చర్చించారు.తదుపరి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిని సందర్శించి, జి.యం తో పాటు సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించి 3వ ప్యానల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, ఉపరితల గనులలో వర్ష కాలం తీసుకోవలసిన జాగ్రత్తలను తూచ తప్పక పాటించాలని, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్టోటుజియం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫ్యాటింగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురామ్ లతో పాటు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త

పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేశారు.కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెన్నోజు శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే కమాన్పూర్ గ్రామపంచాయి తీ పరిధి సుభాష్ నగర్ లో నివసించే పేద కుటుంబానికి చెందిన మల్యాల నారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా ఉండడమే సుందరకు ఫౌండేషన్ లక్ష్యమని ముమ్ముందు కష్టాల్లో ఉన్న నిరుపేదల కోసం మరింత సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూంపెల్లి మొండన్నతో పాటు ఫౌండేషన్ సభ్యులు కావేటి గోపాల కిషన్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ హైపటైటిస్, ప్రకృతి పరిరక్షణ దినోత్సవాలు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ప్రపంచ హైపటైటిస్ దినోత్సవం, ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, అగ్గిమల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ కాలేయ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, హైపటైటిస్ వంటి వ్యాధులను నివారించడంలో టీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మహాత్మా గాంధీ సందేశాన్ని గుర్తు చేస్తూ భావితరాలకు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, పచ్చని ప్రకృతిని అందించడమే మనం ఇచ్చే గొప్ప కానుక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే మానవాళి ఉనికికే ముప్పు వాటిల్లుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు.అగ్గిమల్ల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ



మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో అగ్గిమల్ల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీరాజం, ఎల్లయ్య, విజయ్, లక్ష్మీ శ్రీపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంలో ఘనంగా మండల పూజ

41 రోజుల అనంతరం ప్రత్యేక పూజలు, హోమాలు..

భక్తులతో కిక్కిరిసిన ఆలయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంలో మంగళవారం మండల పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్థిర విగ్రహ ప్రతిష్ఠ జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక మండల పూజలను నిర్వహించారు.ప్రతిష్ఠ జరిగిన రోజు నుంచి అఖండ జ్యోతి నిరంతరంగా వెలిగించగా, మండల పూజ సందర్భంగా ఉదయం మూలవిరాట్ విగ్రహాలకు పంచామృతాభిషేకం నిర్వహించి, విశేష అలంకరణ చేశారు. అనంతరం మహాగణపతి పూజ, సూర్యాది నవగ్రహ పూజ, ఇంద్రాది అష్టదిక్పాలకుల పూజ, పంచలోకపాలక పూజ, ఏకాశీతి వాస్తు మండప పూజ, శ్రీ అష్టభుజ



దుర్గామాత హవనం, వాస్తు హోమం తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, భక్తులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం తీర్థప్రసాదం, అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చక పురోహితులు బ్రహ్మశ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు, రేవెల్లి తిరుపతిచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనం అందజేశారు.

ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీలతో తహసిల్దార్ సమావేశం



ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయం మంగళవారం ఎస్ ఐ ఆర్ పై మండలంలోని ఆయా రాజకీయ పార్టీ నాయకుల తో తహసిల్దారు వనజ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వణిజ మాట్లాడుతూ ఎస్ఐఆర్లో స్థానికుల ఓట్లు ఎవరివి రాదు కానీ డెత్ కేసులు స్థానికంగా లేనివారి ఓట్లు ఎస్ ఐ ఆర్ నిబంధనల మేరకు బి ఎల్ వోలు సంబంధిత అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేస్తున్నారని సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మండలంలో కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై ఆమె చర్చించారు. ఇప్పటివరకు కొనసాగుతున్న ఎస్ఐఆర్ సక్రమంగా జరిగినట్లు గ్రామాల్లో అందరూ బిఎల్ఓ లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రామగుండం మున్సిపల్ అధికారులకు కలెక్టర్ క్లాస్ ?

ప్రతి పనికీ డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం

మళ్లీ ఫిర్యాదులు వస్తే సస్పెన్షన్లే.. కఠిన చర్యలకు హెచ్చరిక

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి ఆరోపణలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వరుసగా అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందికి గట్టి హెచ్చరిక జారీ చేసినట్లు తెలిసింది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, భవన అనుమతులు, పన్నుల సంబంధిత పనులు, ఇతర సేవల కోసం ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నట్లు సమాచారం.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించేందుకేనని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ఒక్క రూపాయి కూడా డిమాండ్ చేసినా సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పారదర్శకంగా పరిష్కరించాలని, మధ్యవర్తులు, దళారులకు అవకాశం ఇవ్వొద్దని అధికారులను ఆదేశించినట్లు సమాచారం.ఇకపై అవినీతి, నిరక్ష్యంపై ఒక్క ఫిర్యాదు వచ్చినా వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై సస్పెన్షన్‌తో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేసినట్లు సమాచారం.

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

సి ఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న రీతిలో మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు,ఆ తదుపరి ప్రతి ఏటా లక్ష ఉద్యోగాల భర్తీ చేపట్టకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని లేఖలో పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం ఖాళీల భర్తీకి సంబంధించి హామీ ఇచ్చిన ఖిజాబ్ క్యాలెండర్‌ఖిను ఇంతవరకు విడుదల చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఖిరాజీవ్ యువ వికాసంఖి వంటి కార్యక్రమాలను గత 30 నెలల్లో ఒక్కరికి కూడా వర్తింపజేయకపోవడం శోచనీయమన్నారు.కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీ కూడా అమలకు నోచుకోలేదని విమర్శించారు.మరోవైపు,గత దశాబ్దకాలంగా రెవెన్యూ కార్యాలయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్న 600 మందికి పైగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎటువంటి ముందస్తు నోటీసులు,బలమైన కారణాలు లేకుండా ఏకపక్షంగా విధుల్లో నుంచి తొలగించడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత ప్రయోజనాలను నిరక్ష్యం చేయకుండా తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు. 202425, 202526 సంవత్సరాలకు సంబంధించిన ఉద్యోగ నియామకాలను పూర్తి చేసి,జాబ్ క్యాలెండర్‌తో పాటు రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మానవతా దృక్పథంతో ఆలోచించి,రెవెన్యూ శాఖలో తొలగించిన 600 మంది కంప్యూటర్ ఆపరేటర్లను తిరిగి విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



ధర్మపురి వార్త

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

ధర్మపురి,ప్రభాతవార్త:



ఎల్ నినో కారణంగా రైతులు కేవలం వరి పంటలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఉద్దేశంతో ఉద్యానవన శాఖ అధికారులు మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ధర్మపురి మండలం, నరసయ్య పల్లె గ్రామంలో గల రైతు వేదికలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయగా, జిల్లా ఉద్యానవన అధికారి కట్ట లత హాజరై వివిధ పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక లో భాగంగా ఆయిల్ పామ్, కూరగాయలు, తక్కువ నీటి సాగుకు అనుకూలంగా ఉండే ఉద్యాన పంటలను పండించాలని పేర్కొన్నారు. పంట మార్పిడి ద్వారా లాభాలు చేకూరుతాయని, ఆయిల్ పామ్ సాగుతో 30 ఏళ్ల పాటు దిగుబడి లభిస్తుందని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఉంటాయని, నీటి వినియోగం సైతం తక్కువగా ఉంటుందని వివరించారు. ప్రభుత్వం నుండి రాయితీ లభిస్తుందని, పంటల సాగు విషయంలో రైతులు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యానవన అధికారిని అర్చన, మండల వ్యవసాయ అధికా రాజు కుమార్, ఏఈఓ లు నవ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



జూలపల్లి,ప్రభాతవార్త:

వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు జూలపల్లి మండల రైతుల సౌకర్యార్థం కొరకు జులై 27 నుండి 29 వరకు మన జూలపల్లి మండలం అబ్బాపూర్ రైతువేదిక నందు "రైతు వేదికలలో విత్తన మేళా " కార్యక్రమం నిర్వహించ బడుతుందని మండల వ్యవసాయధికారిణి టి. ప్రత్యూష తెలిపారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నీనో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రైతులు వరి పైన ఆధారపడకుండా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు.ఎల్ నీనో ప్రభావం వలన రాబోయే కాలంలో కరువు పరిస్థితులను తట్టుకునేందుకు వీలుగా రైతులకు కందులు,పెసర్లు, మినుములు,నువ్వులు, ఆముదము,కూరగాయల విత్తనాలు విత్తన మేళా ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు కావున జూలపల్లి మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారిణి టి. ప్రత్యూష ఏఈఓ లు జి. కిరణ్మాయి, డి. శ్రీ వాణి, డీలర్లు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానా

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానా నిలిచిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆసుపత్రిని తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలపై స్వయంగా ప్రతి వార్డుకూ తిరుగుతూ బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ 131 కోట్ల 62 లక్షల 68 వేల వ్యయంతో పేదలకు ఉచిత వైద్యం అందజేశామని చెప్పారు. రూ 40 లక్షల నిధులతో కంటి శుక్లాలు, ఊపిరితిత్తుల సామర్థం, పంటి రూట్ కెనాల్, మోకాళ్ల కీళ్ల మార్పిడి, తొడ ఎముక, కాలి ఎముక పరికరాలు, ఎక్స్ రే ఇమేజింగ్, నడుము, మెడ నొప్పులు తగ్గించే పరికరాలు, కండరాల నివారణ పరికరాలు, వినికిడి యంత్రం, ఇఎన్‌టి పరీక్షల యంత్రాలు, డెర్మా టైర్, కాటన్ యంత్రాలను సమకూర్చామన్నారు. గత ఏడాది కాలంలో రూ 50 లక్షల నిధులతో 10 వార్మర్లు, 7 ఫోటో థెరపీ యూనిట్లు, 2 సీపాప్, 1 వెంటిలేటర్‌తో ఎసఎన్‌సియును ప్రారంభించి 990 మంది నవజాత శిశువులకు రూ 9 కోట్ల వ్యయంతో సేవలు అందించామన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో కరీంనగర్‌లో సిబ్బందికి 3 నెలల శిక్షణ ఇప్పించి వేతనాలు చెల్లిస్తున్నామని వివరించారు. రూ 20 లక్షలతో కొత్త ఆంబులెన్స్ తెచ్చామని తెలిపారు. రెండేళ్లలో 2081 ఆర్థో సర్జరీలకు రూ 10 కోట్ల 40 లక్షల 50 వేలు, 6478 జనరల్ సర్జరీలకు రూ 32 కోట్ల 38 లక్షల 50 వేలు వెచ్చించామన్నారు. సంవత్సరంలో 216 దంత సర్జరీలకు రూ 21 లక్షల 60 వేలు, 3096 క్యాటరాక్ట్ ఆపరేషన్లకు రూ 94 లక్షల 98 వేలు, 40,923 యుజిఎస్ స్కానింగ్‌లకు రూ 4 కోట్ల 9 లక్షల 20 వేలు, 2355 టూడీకో పరీక్షలకు రూ 47 లక్షల 10 వేలు, 32,038 ఈసిజి పరీక్షలకు రూ కోటి 13 లక్షల పైచిలుకు ఖర్చు చేశామని వివరించారు. 5067 కాన్పులకు రూ 25 కోట్ల 33 లక్షలు, వివిధ ల్యాప్‌కోస్కోపి, ఆర్థోస్కోప్, యూరాలజీ శస్త్రచికిత్సలకు రూ 33 లక్షలు ఖర్చు చేశామని వెల్లడించారు.ఓపి ద్వారా 5,12,290 మందికి రూ 25 కోట్ల 60 లక్షల 45 వేల మందులను ఉచితంగా అందించామన్నారు. గత బిఆరఎస్ పాలనలో ఆసుపత్రి నిర్వీర్యమైందని, ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 33 జిల్లాల్లో ఆసుపత్రి మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. ఇందుకు శ్రమించిన సూపరింటెండెంట్, ఆరఎంఒ, వైద్యులు, సిబ్బంది, కలెక్టర్ శ్రీహర్షకు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబర్ 2024లో సీఎం రేవంత్ రెడ్డి రూ 52 కోట్లు మంజూరు చేశారని, 100 పడకల భవనాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. రోజువారీ నివేదికలను సీఎంఒ, ఆరోగ్య శాఖ కోరుతున్నాయని, ఇతర జిల్లాలకు పెద్దపల్లి నమూనాగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఎఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, ఆసుపత్రి అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సార్లు వచ్చారు..వెళ్లారు..!

రైతుల గోడును పట్టించుకోని అధికారులు

తూతూమంత్రంగా విచారణ చేసిన మైనింగ్, రెవెన్యూ అధికారులు

బావుసాయిపేటలో ఇసుక క్వారీ పరిశీలన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల మధ్యలోని మూలవాగులో అనుమతి మేర అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని రైతులు అందోళన చేపట్టారు. దీంతో మంగళవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కలిసి క్షేత్రస్థాయిలో ఇసుక క్వారీని పరిశీలించారు. కానీ రైతులు తమ సమస్యలు చెప్పిన వినకుండా వారి ఇష్టారీతిన వ్యవహరిస్తూ నామమాత్రంగా విచారణ చేపట్టినట్లు రైతులు వాపోయారు. 3.30గుంటల అనుమతి మేరకు తీశారా, అధిక మొత్తంలో ఇసుకను తీశారో అనే విషయాన్ని అధికారులు చెప్పక పోగా, వచ్చామా వెళ్లామా అన్నట్లు వ్యవహరించారని తెలిపారు. సర్వే చేయించి పూర్తి స్థాయిలో ఎంత మొత్తంలో ఇసుక తీశారో చెప్పాలని రైతులు అధికారులు నిలదీయగా, పదిహేను రోజుల పాటు పనులు ఉన్నాయని అప్పటి వరకు ఎలాంటి సర్వే నిర్వహించబోమని అధికారులు చెప్పినట్లు రైతులు పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు ఇసుకాసురలతో చేతులు కలిపారనీ అంటూ అనుమానం వ్యక్తమవుతుందని రైతులు వాపోయారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పందించి వెంటనే ఇసుక క్వారీని రద్దు చేయడంతో పాటు విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలా వేశారు.. ఇలా తయారయింది...

నాసిరకం సెంట్రల్ లైటింగ్ పనులకు నిదర్శనం

చిన్నపాటి వర్షానికి చెల్లా చెదరవుతున్న రోడ్డు

కోట్లాది రూపాయలు దుర్వినియోగమేనా?

ఇవేమీ పనులంటూ వీస్తూ పోతున్న పట్టణ ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రంలోని చొప్పదండి పట్టణంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులు ఏళ్ల తరబడి లాగిస్తూ వస్తున్న సదరు కాంట్రాక్టర్లు తారు రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తూ ఆదరాబాదరాగా పనులు చేస్తు.. రోడ్డు పనులు మమ అనిపిస్తుండడంతో అలా వేసిన తారు రోడ్డు ఇలా చిన్నపాటి వర్షానికి ఎక్కడికక్కడే కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి మీరు నిలిచిపోతున్నడంతో చొప్పదండి పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటూ ... ఇవేమీ పనులు ఇదేమి చోద్యం అంటూ వీస్తూ పోతున్నారు. రోడ్డు వేసే క్రమంలో తారు ప్రమాణాలు పాటించకపోవడం ఒక ఎత్తైతే రోడ్డు వేసే సమయంలో రోడ్డుపై నీరంతా ఒకవైపు వెళ్లే విధంగా రోడ్డును వేయాల్సి ఉండగా ఆస్తవేస్తాంగా వేస్తుండడంతో వర్షపు నీరంతా రోడ్డుపైనే నిలుస్తుండడం పనుల ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తుంది. సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభమైన నాటి నుంచే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను వస్తున్నాయి. కళ్లకు కట్టినట్లు నాణ్యత ప్రమానాలు లేని పనులు జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోకపోవడం తో పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజల నిధులతోనే నిర్మాణం జరుగుతున్నప్పటికీ, 33 కోట్లతో చేపట్టిన పనులు మట్టిలోనే కలుస్తున్నాయన్న వ్యధ తో పట్టణ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. నిధులు సరిపోవడం లేదంటే అదనంగా 2.50 కోట్లు కేటాయించారు. 35 కోట్ల 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులు కొనసాగుతుండగా అడుగడిగిన నాణ్యతకు తిలోద కాలు ఇస్తుండడంతో సెంట్రల్ లైటింగ్ పనులు నత్త నడకన నడుస్తూ నాణ్యత లోపిస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జగిత్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి

-కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఎంపీ అరవింద్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను జగిత్యాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరిన నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ తో సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యాను. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించిన అనంతరం జగిత్యాల జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె)ఏర్పాటు చేయాలని కోరాను. ఇట్టి విషయమై కేంద్ర రేష శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ అరవింద్ పేర్కొన్నారు

యువతకు విస్తృత ఉపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వివిధ శాఖల అధికారులతో నైపుణ్యాభివృద్ధిపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



యువతకు విస్తృత ఉపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లాలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువతకు ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో సుమారు 7,300 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన యువత అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. నాణ్యమైన అధ్యాపకులు, ప్రమాణిత శిక్షణా సామగ్రితో శిక్షణ అందించడంతో పాటు అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పడుతున్న వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కోర్సులను రూపొందించి యువతకు శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దితే జిల్లాకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంత యువతకు విస్తృతంగా సమాచారం చేరేలా పంచాయతీ కార్యదర్శులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోని అర్హులైన యువతను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఫాక్స్‌కాన్ వంటి ప్రముఖ సంస్థలు ఐటీఐ, ఏటీసీ విద్యార్థులను నియమించేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఆయా విద్యాసంస్థల విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించే చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు టామ్‌కామ్ ద్వారా జపాన్, జర్మనీ వంటి దేశాల్లో లభిస్తున్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. విదేశీ ఉపాధికి అవసరమైన భాషా శిక్షణతో పాటు ఇతర అవసరమైన శిక్షణను టామ్‌కామ్ ద్వారా అందిస్తున్నందున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎససీసీ అకాడమీ అందిస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులపై కూడా యువతలో విస్తృత ప్రచారం నిర్వహించి ఆసక్తి గల అభ్యర్థులను ఆ కోర్సుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి బి ప్రకాష్, సీపీఒ జి రవీందర్, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, టాస్క్ మేనేజర్ కౌసల్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుంగూరులో ఘనంగా మహిళా సభ...

మహిళా సభ వేదికగా చదువుల తల్లికి నిలయం

బీర్ పూర్ ప్రభాత వార్త





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో మంగళవారం రోజున ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మహిళా సభ అత్యంత ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళల్లో చైతన్యం నింపేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ వేదిక ఒక గొప్ప ఉదారతకు సాక్ష్యంగా నిలిచింది. పిల్లల విజ్ఞానం కోసం భూ కేటాయింపు – ఖిరాజ గుణంఖి చాటుకున్న సర్పంచ్ఈ సభ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు గారు మహిళామూర్తులను ఉద్దేశించి మాట్లాడుతూ!! పిల్లలు, చదువుకున్న యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా గ్రామానికి మంచి పౌరులుగా ఎదగాలంటే విజ్ఞాన గని అయిన గ్రంథాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గతంలో గ్రామపంచాయతీ భవనానికి సొంత భూమిని దానం చేసిన ఆయన, ఇప్పుడు అదే స్థలం ప్రక్కనే నూతన గ్రంథాలయ నిర్మాణం కోసం ఉచితంగా మరికొంత భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. నిధుల మంజూరుకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ హామీఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సంఘన భట్ల దినేష్ సర్పంచ్ రాజగోపాల్ రావు దాతృత్వాన్ని, దూరదృష్టిని కొనియాడారు. గ్రామానికి ఇలాంటి సర్పంచ్ ఉండడం ప్రజల అదృష్టమని ప్రశంసిస్తూ, త్వరలోనే లైబ్రరీ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. సర్పంచ్ చేసిన ఈ విరాళం పట్ల గ్రామంలోని మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సభలో మహిళా హక్కులు, అవకాశాలపై అవగాహఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం, షీ టీమ్స్, లీగల్ అడ్వైజర్లు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు. మహిళా హక్కులు, ఉపాధివ్యాపార అవకాశాలు, న్యాయ సలహాలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ అంశాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, సర్పంచ్ రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, సి.డి.పి.ఓ వాణిశ్రీ , బీర్పూర్ ఎస్ఐ రాజు, సఖి కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి మ్మ, శ్రీనిధి ఏ . ఏం రమాదేవి, ఏపీఎం ప్రమీల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శైలజ, ఏ.ఎన్.ఎం.జ్యోతి, యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ బాపు, మేనేజర్ రవి, ఐకెపి సీసీ గంగాధర్, రమేష్,వార్డు సభ్యులు అనూష రవిచంద్ర , లాస్య శ్రీనివాస్, మమత మహేష్, గంగవ్వ, లక్షి మ్మ, శ్రీనివాస్, తిరుపతి, రాజశేఖర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్న

బోయిన్ పల్లి మండలం, (ప్రభాత వార్త)

చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదలకు అభాగ్యులకు అండగా ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్న నిలుస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బోయిన్ పల్లి మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు అభాగ్యులకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న తూడి లచ్చన్న ను మండల వాసులు అభినందిస్తున్నారు. తను ఏ పార్టీలో లేకున్నా అందరికీ అండగా నిలుస్తున్న వైనంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మంచి స్థాయికి వెళ్లాలని అభిప్రాయపడుతున్నారు.



క్రైస్తవ మైనార్టీల ఉపాధి పథకాలకై దరఖాస్తుల గడువు పొడగింపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని అర్హులైన క్రైస్తవ మైనారిటీల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును 2026 జూలై 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కే.వై.ప్రసాద్ తెలిపారు.ఈ పథకాల ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి కింద కుట్టు మిషన్ల పంపిణీ,చిన్న వ్యాపారాల నిర్వహణకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం,అలాగే డ్రైవర్ సాధికారత కింద 1లక్ష 50 వేల వరకు విలువైన ఈబైక్‌లు,ఈస్కూటీలు,పెట్రోల్ బైక్‌లు పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.కుట్టు మిషన్లు,చిన్న వ్యాపారాలకు 21 నుండి 55 ఏళ్ల మధ్య ఉన్నవారు,వాహనాల పంపిణీకి 21 నుండి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు అర్హులని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ.1 లక్ష 50 వేలు,పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల కంటే తక్కువగా ఉండాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు హెచ్ టిటిపిఎస్://టిజిఓ బిఎంఎంఎస్.సిజిజి.జిఓవి.ఇన్/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,ఇతర వివరాలకు 04029801130 లేదా 04023391067 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాత వార్త :



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సారంగాపూర్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) మహమ్మద్ వహీదోద్దిన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఆర్ఓ మహమ్మద్ వహీముద్దీన్ మాట్లాడుతూ, మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే 98 శాతం పూర్తి అయిందని తెలిపారు. మిగిలిన 2 శాతం ఓటర్లలో చిరునామాలు సరిగా లేనివారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికులు ఉన్నందున వారి వివరాలను కూడా త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే కొత్త ఓటర్ల నమోదు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, ఓటర్ల తొలగింపులు తదితర అంశాలపై జరుగుతున్న చర్యలను దావ వసంత సురేష్‌కు వివరించారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఎలాంటి అర్హుడైన ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యంరావు, నాయకులు జగన్, మల్లేష్, జలంధర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మర్రిగడ్డ కు ఎమ్మెల్యే రాక

అభివృద్ధి పనులు ప్రారంభం

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి బుధవారం ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వస్తున్నట్లు గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామంలో రక్షిత మంచినీటి (శుద్ధ జల కేంద్రం) ప్రారంభం. స్వశక్తి మహిళా సంఘ భవన ప్రారంభం అలాగే అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

స్తంభం పెల్లి గ్రామంలో బోర్లకు మరమ్మత్తులు

బోయిన్‌పల్లి ,(ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పాడు పడిపోయిన బోర్లకు మరమ్మత్తులను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా పాడుపడి ఉన్న బోర్లను బాగు చేయడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి భవిష్యత్తు అవసరాల కోసం వాటిని బాగు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

బోయిన్ పల్లి ,(ప్రభాత వార్త)

వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి

నాగుల సాంబయ్య గౌడ్



బోయిన్ పల్లి ,(ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండల కేంద్రంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులు లక్షకు పైచిలుకు ఉన్నారని గ్రామ పంచాయితీలలో నిరంతరం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కనీస గౌరవ వేతనం అమలు చేయాలని ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో నాలుగు రాష్ట్రాలలో వార్డు సభ్యులకు కనీస వేతనం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకుపోయి వార్డు సభ్యులకు కనీస వేతనం మంజూరుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పచ్చని గ్రామాన్ని నిర్మిద్దాం

గ్రామస్తులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్‌లు

రామగిరి ప్రభాతవార్త



ఇంటింటికి మొక్కలు నాటుదాం పచ్చని గ్రామాన్ని నిర్మిద్దామని పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. రామగిరి మండలం పన్నూర్, నాగ పెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామస్తులకు వారు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాన్ని హరితవనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వన మహోత్సవంలో గ్రామస్తులు చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రతి కుటుంబం కనీసం రెండు మొక్కలను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందితేనే భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, కార్యదర్శులు ప్రేమలత, స్వప్న ,వార్డు సభ్యులు చేతి సుధాకర్, వైష్ణవి, స్వప్న, తన్నీరు ప్రదీప్, అరుణ, నాగ పెల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ముప్పిడి నాగేష్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నేడే ఆదిపరాశక్తి.. అమ్మవారి శాఖాంబరి అలంకరణ ఉత్సవం

.. ఏర్పాట్లు పూర్తి..

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:



అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. జగత్ జనని శ్రీ లలిత మహాత్రిపుర సుందరి దేవి పీఠంలో బుధవారం గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం శాలపల్లి- ఇందిరానగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లలిత త్రిపుర సందరి దేవి ఆలయంలో ఆషాడ మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని శాఖాంబరి దేవిగా అలంకరించి మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరపడానికి ఆలయ ప్రధాన అర్చకులు రేవూరి శ్రీవాణి, రేవూరి కళ్యాణ్‌రాం శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తియినట్లు తెలిపారు. జమ్మికుంట -హుజురాబాద్ ప్రధాన రహదారిపై ఇందిరానగర్‌లో వెలిసిన లలిత అమ్మవారు ఈ ప్రాంతంలోని చుట్టు 10 మండలాల ప్రజల ఇలవేల్పుగా భక్తులపాలిట కొంగు బంగారంగా భక్తులచే పూజించబడుమన్నది. సంవత్సరం పొడవున అమ్మవారి ఆలయంలో పౌర్ణమి.. అమవాస్య పర్వదినాలతో పండుగ పర్వదినాలలో హోమాలు, యజ్ఞాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ ప్రాంత ఆదిపరాశక్తిగా నిత్యం ప్రాంత భక్తుల సేవలందుకుంటున్న అమ్మ వారికి ప్రతియేట ఆషాడమాసంలో ఆలయాన్ని సర్వంగా సందరంగా అలంకరించి, అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తుంటారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారి సన్నిదిలో ఈరోజున గురు పరంపరంగా గురు మండల సరూపినిగా అమ్మవారి సన్నిధిలో గురుపూజోత్సావాలు నిర్వహిస్తున్నట్లు కళ్యాణ రాం శర్మ వెల్లడించారు. ఇందిరానగర్-శాలపల్లి గ్రామ పంచాయితీ సహాకారంతో ఆలయంలో అన్ని విధాల సేవలందించడం జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శాఖాంబరి దివ్యదర్శనంతో పాటు శ్రీ లలిత సహస్రనామ పారాయణం, తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం జరుగు తుందని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

జమ్మికుంట శిరిడి సాయిబాబా ఆలయంలో.. గురుపౌర్ణమి వేడుకలు..

ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీలో వెలిసిన శ్రీ లక్ష్మిగణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో బుధవారం జరుగనున్న గురుపౌర్ణమి వేడుకలకు బాబా ఆలయం సర్వంగా సుందరంగా ముస్తాబైంది. ఆలయ పాలకవర్గం ఆలయ ప్రధాన పూజరులు సముద్రాల ప్రసాదచార్యులు, సముద్రాల కిశోరాచార్యుల ఆధ్వర్యంలో మహోన్నతంగా మంగళవారం సాయంత్రం పూజలు ప్రారంభ మయ్యాయి. ఆలయంలో సంధ్యాహారతి, గణపతి పూజ, పుణ్యావచనం, గోపూజ కార్య క్రమాలు నిర్వహించి సేజ్ హారతి నిర్వ హించారు. జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర మండలాల, గ్రామాల భక్తులు బుధవారం వేల సంఖ్యలో తరలిరానున్న దృష్ట్యా అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు సాయి సేవాసమితి సభ్యులు వెల్లడించారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 6గంటలకు కాగడ హారతి, మంటపారాదన, అవపాక దేవత హోమం, పుర్ణాహుతి, బాబా మూల విగ్రహానికి నక్షత్ర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, నవ గంగ జలాభిషేకం జరుగుతాయని ఆలయ అర్చకులు వెల్లడించారు. ఆలయంలో మధ్యాహ్నం 12గంటలకు హారతి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి మహాఅన్నదాన కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ సేవాసమితి సభ్యులు వెల్లడించారు.

రేషన్ కార్డు ఈ కేవైసికి..

ఇక గడువు మూడు రోజులే..తప్పితే ఇక తిప్పలే..

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా అర్హులైన వారందరికి ఒక కోటి పాతికలక్షల రేషన్ కార్డులు కల్గి ఉన్న లబ్దిదారులకు ప్రతినెల సన్నబియ్యాన్ని సరఫరా చేయడం రాష్ట్ర ప్రజల మన్ననలు పొందడమే కాకుండా బయటి పొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రేషన్ విధానంలో సన్నబియ్యం పంపిణీపై తెలంగాణ రాష్ట్రాన్ని చూసి సమలోచనలు చేస్తున్నాయి. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి బియ్యం లబించేలా కుటుంబంలో ఎవరైన దురదృష్టవశాత్తు చనిపోయిన వారు ఉన్న ఈ ప్రాంతం నుండి మరో రాష్ట్రంలో ఉన్న వారి కార్డులలో జీవించి ఉన్నారా..? లేదా..? అన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా రేషన్ కార్డులు కల్గి ఉన్న వారికి ఈ కేవైసి విధానం ప్రవేశపెట్టింది. రేషన్ కార్డులు కల్గి ఉన్న కుటుంబ యజమానితో పాటు కుటంబంలోని ఎంత మంది సభ్యులు ఉన్నారో.. అంతమంది సభ్యులు అటు మీ సేవా కేంద్రాలలో కానీ, ఎక్కడైన అందుబాటులో ఉన్న ప్రభుత్వ రేషన్ దుకాణాలలో డిజిటలైజేషన్‌లో రేషన్ కార్డు నెంబర్ కొట్టగానే ఇంటి యజమాని కార్డు డిజిటల్‌లో చూపిస్తుంది. అనంతరం కుటుంబంలోని సభ్యుల ఆధార్ కార్డులను, ఒక్కొక్కరి నెంబర్‌లు నమోదు చేసి వేలి ముద్ర వేయడంతో ఈ కేవైసి పూర్తయి గ్రీన్ సిగ్నల్ వస్తుంది. ఆ కుటుంబంలో ఎవరైతే ఈ కేవైసి చేయించుకోలేదో..? వారి పేరున రెడ్ లైట్ చూపిస్తుందని అటువంటి వారు విధిగా ఈ నెల 31వ తేది నాటికి ఈ కేవైసి చేయించుకోవాలని హుజురాబాద్ ఆర్డివో జలకుమారి, ఆయా మండలాల తహసిల్దార్‌లు, రేషన్ డీలర్లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 1వ తేది నుండి ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు గాను ఒకేసారి రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారులకు బియ్యం రేషన్ షాపుల డీలర్ల వద్ద నుండి తీసుకునే సౌకర్యం కల్పించింది. 1వ తేది నుండి 15వ తారీఖు వరకు మాత్రమే ప్రజా పంపిణీ జరుగు తుందని తహసిల్దార్‌లు వెల్ల డిస్తున్నారు. అనివార్య కారణాల వల్ల కుటుంబంలోని కార్డులో ఉన్న సభ్యుల సంఖ్య పరంగా ఏ ఒక్కరు ఈ కేవైసి చేయించుకోలేకపోయిన ఆగష్టు 1నుండి ఆ లబ్దిదారునికి బియ్యం సరఫరా నిలిచి పోతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల పరిధిలో రేషన్ బియ్యం పొందుతున్న కుటుంబాలలో ఎంతమంది జీవించి ఉన్నారు.. ఎంతమంది మరణించారో.. లెక్కలు తేటతెల్లం కానున్నాయి. ఏదిఎమైనప్పటికి పనుల ఒత్తిడిలో ఉండి.. సమాచారలోపం వల్ల ఈరోజు వరకు ఈ కేవైసి చేయించుకోని వారు యుద్ద ప్రతిపాదికన ఈ మూడు రోజులలో ఈ కేవైసి చేయించు కోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక తప్పరా.. ఇక తిప్పలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

వన మహోత్సవంతోనే పర్యావరణ పరిరక్షణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: వన మహోత్సవంతోనే పర్యావరణ పరిరక్షణ అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక కార్యవర్గానికి మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఇంచార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ సహాయకులు వాణి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్ పాల్గొన్నారు.

కొండగట్టు గిరి ప్రదక్షణ విజయవంతం చేయాలి

మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్



మల్యాల ప్రభాతవార్త పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు మహా గిరి ప్రదక్షణ పాదయాత్ర కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కోరారు, బుధవారం ఉదయం 6 గంటలకు కొండగట్టు దిగువ స్టేజీ నుండి ప్రారంభమయ్యే గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం తోపాటు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా హాజరవుతున్నారని ఆయన తెలిపారు, అనంతరం కొండపైన శ్రీ స్వామివారి సన్నిధిలో నిర్వహించే ప్రత్యేక వరుణ పూజ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరి ప్రదక్షిణ లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు,

వెదిరలో భాగవత ప్రవచనాలు

రామడుగు, ప్రభాత వార్త.

మండలంలోని వెదిర గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో వేదవ్యాసుడు, పోతన మాత్యులు రచించిన భాగవతాన్ని, పూజ్య గురువులు చాగంటి కోటేశ్వర రావు అచ్చ తెలుగు భాషలోఅందించినారు. నేటి బుధవారం సాయంత్రం 6 గంటల నుండి 61 రోజులపాటు చెప్పబడునని, వెదిర గ్రామ భక్త బృందం తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు విచ్చేసి నాటి భగవత్ చరిత్రను ఆలకించవలసినదిగా కోరుచున్నారు

అర్హులైన ఓటర్ల నమోదు సమర్థవంతంగా చేపట్టాలి

మల్యాల/ ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమ లో అర్హులైన ప్రతి ఓటర్ నమోదుకు బూత్ స్థాయిలో బి ఎల్ ఓ ల సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని బిజెపి ఎస్సీ మోర్చారు అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ కోరారు, మంగళవారం మల్యాల మండలంలో సర్ కార్యక్రమం లో భాగంగా మల్యాల, తాటిపల్లి సర్వాపూర్ గ్రామాల్లో బిజెపి శ్రేణులతో సమావేశ మయ్యారు, అర్హులైన ఏ ఒక్క ఓటర్ పేరు నష్టపోకుండా, జాబితాలో రావడానికి తీసుకోవలసిన సూచనలు, మార్గదర్శకాలు అందించారు, కార్యక్రమంలో నాయకులు బోట్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసి సంఘని రవి టైటాన్స్, పొన్నంటి గౌతం, రాజశేఖర్, సాయికుమార్ ఆనందం నీలం రవి, మధు, స్వామి, గంగాధర్ ,,శంకర్ పాల్గొన్నారు,

సర్ పై బి ఎల్ ఓ లతో సమావేశమైన ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలకేంద్రములో ప్రత్యేక ఓటరు సవరణ నమోదు పై బూత్ స్థాయి అధికారులతో మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా కొత్త ఓటర్ల నమోదు ,మరణించిన వారి పేర్ల తొలగింపు ,చిరునామామార్పులు,ఇతర సవరణలను పూర్తి పారదర్శకతతో చేపట్టాలని ఆదేశించారు.ప్రతి అధికారి తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ,అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని అన్నారు.ఓట రు నమోదు,సవరణప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని కోరారు.అర్హులైన వారి నీ ఓటరు జాబితా నుండి తప్పి పోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరాడు.



ఘనంగా ప్రారంభమైన తెలుగు కార్యశాల

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాతవాహన యూనివర్సిటి తెలుగు విభాగం, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అకాడమిక్ ఎంపవర్ మెంట్ ప్రోగ్రాం 100 రోజుల కార్యాచరనలో భాగంగా సృజనాత్మక రచన, స్క్రిప్ట్ రచనా నైపుణ్యాలు అంశంపై రెండు రోజుల కార్యశాల తెలుగు కార్యశాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరా దేవి మాట్లాడుతూ... విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, ఉపాధి దిశగా వారిని తీర్చిదిద్దేందుకు ఈ కార్యశాల దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ... కార్యశాల లక్ష్యాలు, రెండు రోజుల కార్యక్రమాల వివరాలను వివరించారు. రచనా, నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి వ్యక్తిత్వ వికాసంతో పాటు ఉద్యోగ జీవితంలోనూ ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గేయ



రచయిత, గాయకుడు పెందోట జయసూర్య మాట్లాడుతూ... గేయ రచనలో సందర్భానుసారమైన పదాల ఎంపిక, లయ, ఛందస్సు, భావ వ్యక్తీకరణ, సంగీతానుకూలత, శ్రోతలను ఆకట్టుకునే పద బంధాల ప్రాముఖ్యత ఉంటుందన్నారు. సినీ గేయాలు, జానపద గేయాలు, ప్రేరణాత్మక గేయాల మధ్య ఉన్న ప్రత్యేకతలను ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులను రచన వైపు ప్రోత్సహించారు. డాక్టర్ కె. లక్ష్మినారాయణ మాట్లాడుతూ... రచయిత సమాజాన్ని లోతుగా పరిశీలించి జీవనానుభవాలను సాహిత్య రూపంలో ఆవిష్కరించినప్పుడే రచనకు శాశ్వత విలువ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె. లింగారెడ్డి, డాక్టర్ బి. రేణుక, అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు, రచయితలు, పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో కాంగ్రెస్ సమీక్షా సమావేశం

ఓట్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలని

వొడితల ప్రణవ్ బాబు ఆదేశం

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలాన్ని మరింత ఇనుమడింప జేసేందుకు, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగేందుకు గాను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో, సర్ హుజూరాబాద్ కో ఆర్డినేటర్ మెలుగురి సదయ్య ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ... పార్టీ విజయానికి, ప్రతీ ఓటరును నేరుగా చేరుకోవడానికి ఈ మ్యాపింగ్ ప్రక్రియే మనకు ప్రధాన అస్త్రం అని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలం, ప్రతీ గ్రామం, పోలింగ్ బూత్ స్థాయిలో ఇప్పటి వరకు ఎంత మేరకు ఓట్ల మ్యాపింగ్ పూర్తయింది..? క్షేత్రస్థాయిలో మనకు ఎదురవుతున్న సవాళ్లేంటి...? ఇంకా ఏమైనా



సాంకేతిక, ఇతర అవసరాలు ఉన్నాయా...?“ అని అడిగి తెలుసుకున్నారు.

అంతేకాకుండా కార్యకర్తలు, నాయకులు ఎక్కడా ఎలాంటి అలసత్వానికి తావులేకుండా పరస్పర సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రాజకీయ పరిణామాలను ఎదుర్కొనేలా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వీలైనంత త్వరగా నియోజకవర్గంలో శత శాతం ఓట్ల మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన కోఆర్డినేటర్లను గట్టిగా ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి కో ఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

మొక్కలు నాటి ,సి సి కెమెరాలు ప్రారంభించిన ఎసిపి. .



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో నీ పోలీస్ స్టేషన్ ను హుజురా బాద్ సహాయక పోలీస్ కమిషనర్ వి.మాధవి మంగళ వారం వార్షిక తనికి తో పాటు ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం మండల లోని మల్లారెడ్డి పల్లి గ్రామములో సి సి కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్లో నీ నేరాల రికార్డులు,ేకసు ల దర్యాప్తు పురోగతి,స్టేషన్ రికార్డులు,శాంతి భద్రతల పరిస్థితి,ప్రజలకు అందిస్తున్న సేవలు. తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ



ప్రతి ఒక్కరి బాధ్యత అని,మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించ వచ్చని ఎ సిపి అన్నారు. అనంతరం మళ్ళా రెడ్డి పల్లి గ్రామములో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను ఎ సిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు,ప్రజల భద్రత,ట్రాఫిక్ పర్యవేక్షణ,అత్యవసర పరిస్థితుల్లో కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి గ్రామములో ప్రజల సహకారముతో సి సి కెమెరాల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జమ్మికుంట రూరల్ సి ఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతి, పోలీస్ అధికారులు,సిబ్బంది,గ్రామ ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఇదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కుర్ర సమ్మయ్య విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ హాజరై మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తి కాబట్టి విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయడం అనేది చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం డబ్బేట రవీందర్ మాట్లాడుతూ విద్యా దానము అన్ని దానముల కన్నా గొప్పదని అట్టి విషయాన్ని గ్రహించిన సమ్మయ్య ఇలాంటి సేవ చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు గుడిమల్ల బలరాం, ఎస్.కుమారి, ప్రీ ప్రైమరీ టీచర్ జి.శైలజ, వి.వి రేఖ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ లో రైతు కూలీ రాష్ట్ర సదస్సు

వరంగల్ సిటి జూలై28 ప్రభాతవార్త



అఖిల భారత కార్మిక సంఘాల సమైక్యా (న్యూ) తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం అధ్యక్షతన రాష్ట్ర సదస్సు ను నిర్వహించారు.ఈ సదస్సు కు ముఖ్య వక్తగా ఏఐకేఎంకేఎస్ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సింహాద్రి భూన్సీ హాజరై మాట్లాడారు. వలస పాలన కాలం నుండి నేటి వరకు పాలకవర్గాలైన బడా బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడి నెరవేర్చే దృష్టితో వ్యవహరించారు.పేదరికాన్ని నిరుద్యోగ అసమానత అణిచి వేతల వ్యవస్థకు వ్యతిరేకంగా సమిష్టిగా గళం విప్పి,తారతమ్యాలు లేని ప్రజా సంబంధాలు ఉండే వ్యవస్థ కొరకు ప్రస్తుత సమాజ మార్పు కొరకు రైతులు, వ్యవసాయదారులు, కార్మికులు, శ్రమ జీవులు కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. ఈ సదస్సులో గుర్రం విజయ్ కుమార్,ప్రసాద్,కేమిడి ఉప్పలయ్య,బుర్ర ఆనంద్, ఈర్ల పైడి,సోమిశెట్టి దశరథం,వల్లాల కిషోర్ పల్లెబోయిన స్వామి, భైరబోయిన ఐలయ్య, అరుణోదయ కళాకారులు తదితరులు పాల్గొన్నారు

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :



రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం...ఇబ్రహీంపట్నం మండలం సత్తెక్కపల్లె గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మరణించినట్లు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీంచగా రైలు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. అయితే వ్యక్తి ముఖం గుర్తు పంటలేనంత గాయాలుండడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడా..? లేదా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మరణించాడా అనేది మాత్రం దర్యాప్తులో తేలనుందని, కేసు నమోదు చేసి మృతదేహాన్ని మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

రక్తదానం చేసిన అశోక్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవ సేవయే మాధవసేవ అనే భావనతో సమాజసేవలో ముందుంటున్న వేములకుర్తి గ్రామానికి చెందిన తపాల శాఖ బంట్రోత్, చిత్రకారుడు కోటగిరి అశోక్ మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర శస్త్రచికిత్స కోసం రక్తం అవసరమైన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన గర్భిణీ యువతికి అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న కోటగిరి అశోక్ వెంటనే స్పందించి మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని రాజ్జ రక్తకేంద్రానికి చేరుకుని రక్తదానం చేశారు. సకాలంలో రక్తం అందడంతో వైద్యులు చికిత్సను విజయవంతంగా నిర్వహించగా,రక్తం స్వికరించినవారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ రీత్యా తపాల శాఖలో బంట్రోత్‌గా విధులు నిర్వహిస్తున్న అశోక్, రీత్యా చిత్రకారుడిగా కూడా మంచి గుర్తింపు పొందారు. సమాజసేవ పట్ల ప్రత్యేక ఆసక్తితో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తున్నారు. ఈ రక్తదానంతో ఆయన తన 9వ స్వచ్ఛంద రక్తదానాన్ని పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు, స్నేహితులు కోటగిరి అశోక్‌ను అభినందించారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అశోక్ పిలుపునిచ్చారు.



పచ్చదనాన్ని పెంపొందించేందుకే మొక్కలు

పంపిణీ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి



రామగిరి ప్రభాతవార్త గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకే మొక్కలు పంపిణీ చేసినట్లు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మొక్కలు పంపిణీ చేసి జలసిరి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె తెలిపారు. అలాగే ఎల్ నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి సద్వినియోగం, సహజ వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్ప మహేందర్, ఫీల్ అసిస్టెంట్ కొమురయ్య,కార్యదర్శి ప్రదీప్,వార్డు సభ్యులు కొట్టే నాగరాజు,రేండ్ల కుమారస్వామి,గోనె రాము, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి లబ్ధి పొందాలి

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనుష

ముత్తారం రైతు వేదికలో విత్తనమేళా నిర్వహణ

ముత్తారం, ప్రభాతవార్త: వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు లబ్ధి పొందాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె అనుష కోరారు. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తనమేళా నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ఎల్నీనో ప్రభావం కంటిన్జెన్సీ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈ విత్తనమేళా నిర్వహించినట్లు తెలిపారు. ఆరుతడి పంటలకు అనుగుణంగా ఉండే విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నేలను ఎక్కడా ఖాళీగా ఉంచకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఆ విధంగా పండించిన పంటలను విక్రయించే సమయంలో ప్రభుత్వము నుండి తగిన సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే.మనీషా, బి.శశిధర్, రైతులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :

రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం...ఇబ్రహీంపట్నం మండలం సత్తెక్కపల్లె గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మరణించినట్లు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీంచగా రైలు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. అయితే వ్యక్తి ముఖం గుర్తు పంటలేనంత గాయాలుండడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడా..? లేదా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మరణించాడా అనేది మాత్రం దర్యాప్తులో తేలనుందని, కేసు నమోదు చేసి మృతదేహాన్ని మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఓదెల మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

ప్రిన్సిపాల్ శిరీష



ఓదెల, ప్రభాతవార్త:ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 30, 31 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత విద్యార్హత, కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలతో హాజరై ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందాలని సూచించారు.అలాగే 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో కరువును ఎదుర్కోవాలి

విత్తనమేళాలో ఏవో భాస్కర్ సూచన

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి రైతు వేదికలో మంగళవారం "విత్తన మేళా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరాలతో పోలిస్తే వర్షపాతం లోటు నమోదయ్యే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే సాగు చేసిన పంటల దిగుబడులు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సబ్సిడీపై కంది, పెసర, ఆముదం విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. విత్తనాల పంపిణీ, ఇతర వివరాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ-కొమురయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) మోనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంథని ఆసుపత్రికి కొత్తగా ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా కె శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపుపెద్దపల్లి, ప్రభాతవార్త: సీహెచ్‌సీ మంథనిలో 24 గంటల ప్రసూతి, చిన్నపిల్లల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా కె శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో తెలంగాణ వైద్య విధాన పరిషత్ చేపట్టిన భర్తీ ప్రక్రియలో మంథని ప్రభుత్వ దవాఖానకు ముగ్గురు నిపుణులైన వైద్యులను కేటాయించినట్లు జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డా కె శ్రీధర్ చెప్పారు. ఈ క్రమంలో డా మామిడిపల్లి స్రవంతి గైనకాలజీ విభాగంలో, డా గుంట మోనిక అనస్థీషియా విభాగంలో, డా నరేష్ పీడియాట్రిక్ విభాగంలో నియమితులయ్యారని వెల్లడించారు. ఈ నియామకాల ఫలితంగా మంథని ఆసుపత్రిలో ఏ సమయంలోనైనా ప్రసవాలు, పిల్లల వైద్య పరీక్షలు నిరంతరాయంగా సాగుతాయని పేర్కొన్నారు. మంథని పరిసర గ్రామాల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత నిపుణుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష యమని డా కె శ్రీధర్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ బడిలోనే శాస్త్రీయ నృత్యాల పునాది

చల్వాయి మోడల్ పాఠశాలలో కూచిపూడి సందడి

గోవిందరావుపేట ప్రభాత వార్త:

శాస్త్రీయ కళలను పల్లె పిల్లలకు చేరువ చేసేందుకు "స్పిక్ మ్యాకే" లాభాపేక్షలేని సంస్థ చొరవ తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చల్వాయి తెలంగాణ మోడల్ పాఠశాలలో ప్రముఖ కూచిపూడి, భరతనాట్య కళాకారిణి కాట్రగడ్డ హిమాన్సి ప్రదర్శన కన్నుల పండుగగా సాగింది.కార్యక్రమంలో హిమాన్సి మూడు రకాల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతి నృత్యం వెనుక ఉన్న కథ, అభినయం, సంగీతం గురించి పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. పట్టణ పిల్లలతో పోలిస్తే గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు చాలా తక్కువ అని, అందుకే బడి స్థాయి నుంచే కళల పరిచయం అవసరమని "స్పిక్ మ్యాకే" ప్రతినిధులు అన్నారు.

నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖాధికారి జి శారద

జూలై 31 వరకు ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తులకు అవకాశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి శారద తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో 2027-28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ 2027కు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర, హుజూరాబాద్, కరీంనగర్, మహదేవ్‌పూర్, మంథని, పెద్దపల్లి, సిరిసిల్ల, సుల్తానాబాద్, వేములవాడ బ్లాకుల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే జవహర్ నవోదయ విద్యాలయం, కరీంనగర్‌లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి బ్లాకుల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు సంబంధిత జవహర్ నవోదయ విద్యాలయం, జగిత్యాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ 2027ను 2026 నవంబర్ 28 న శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు 2026 జూలై 31 వరకు ఎలాంటి రుసుము లేకుండా అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. దరఖాస్తుకు అవసరమైన ధ్రువపత్రాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం సంబంధిత జవహర్ నవోదయ విద్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి లబ్ధి పొందాలి

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనుష

ముత్తారం రైతు వేదికలో విత్తనమేళా నిర్వహణ



ముత్తారం, ప్రభాతవార్త: వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు లబ్ధి పొందాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె అనుష కోరారు. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తనమేళా నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ఎల్నీనో ప్రభావం కంటిన్జెన్సీ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈ విత్తనమేళా నిర్వహించినట్లు తెలిపారు. ఆరుతడి పంటలకు అనుగుణంగా ఉండే విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నేలను ఎక్కడా ఖాళీగా ఉంచకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఆ విధంగా పండించిన పంటలను విక్రయించే సమయంలో ప్రభుత్వము నుండి తగిన సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే.మనీషా, బి.శశిధర్, రైతులు పాల్గొన్నారు.

రామప్ప ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలి

త్వరలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త :: మండలం లోని పాలంపేట గ్రామంలో గల రామప్ప చెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.